నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం జనవరి 21, 2025

మార్కెట్ ఫీజు బకాయిలు లేకుండా వసూలు చేయాలి

- మార్కెటింగ్ సంచాలకులు లక్ష్మీబాయి

నవతెలంగాణ-కాశిబుగ్గ

మార్కెట్ ఫీజు బకాయిలు లేకుండా పూర్తిగా వసూలు చేయాలని మార్కెటింగ్ శాఖ సంచాలకులు లక్ష్మీబాయి కోరారు. ఆదివారం హైదరాబాదులో జరిగిన ఉమ్మడి వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శుల సమావేశంలో లక్ష్మీబాయి మాటాడుతూ పర్చేజ్, రిటర్న్స్ 10 తారీకు లోపు తీసుకుని మార్కెట్ ఫీజు బకాయిలు లేకుండా వసూలు చేయాలని అదేవిధంగా ఆసెస్ మెంట్ పెండింగ్ లేకుండా పూర్తిచేసి వాటి ద్వారా వచ్చే మార్కెట్ ఫీజు వసూలు చేయాలని ఆదేశించారు. ఉమ్మడి వరంగల్‌జిల్లా మార్కెట్ కమిటీలకు 2024-25 నిర్దేశించిన మార్కెట్ ఫీజు టార్గెట్‌ను పూర్తిచేయాలని ఆదేశించారు.సమావేశంలో మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు రవికుమార్, ఆర్‌జెడి శ్రీనివాస్, డిడిఎం పద్మావతి, డీఎంవో సురేఖ, మార్కెట్ కమిటీ కార్యదర్శి పోలేపాక నిర్మల పాల్గొన్నారు.



పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలి

డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్

నవతెలంగాణ-చెన్నారావుపేట

పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిలువ ఉంచే రిఫ్రిజిరేటర్‌ను పరిశీలించి చంటి పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని సూచించారు. ఫార్మసీలో ఎప్పటికప్పుడు మందుల నిల్వలను చూసుకొని ఇండెంట్ పెట్టి తెప్పించాలని ఫార్మసిస్టును ఆదేశించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు

56లీటర్ల నాటుసారా స్వాధీనం

1300 లీటర్ల బెల్లంపానకం ధ్వంసం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని నందిగామ రేలకుంట గ్రామాలలో నాటుసారా నిర్మూలనకై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ మండలంలోని గ్రామాలలో నాటు సాటు తయారీ కేంద్రాలపై సోమవారం విస్తృత తనిఖీలు, దాడులు నిర్వ హించారు. ఈ తనిఖీలలో 56లీ టర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని, 1300 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేశారు. ఈ దాడులను ఉద్దేశించి ఎక్సైజ్ సిఐ నరేష్ మాట్లాడుతూ నాటుసారా తయారీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. నాటుసారా తయారు చేయడం, రవాణా చేయడం, అమ్మకం వంటివి చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్పురాని నాటుసారా తయారీదారులపై పిడి యాక్ట్ సైతం ప్రయోగిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్మెంట్ సీఐ నాగయ్య, ఎస్సై శిరీష, టాస్క్ ఫోర్స్ ఎస్సై రమాదేవి, నల్లబెల్లి ఎస్ఐ గోవర్ధన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అమతమ్మకు ఎమ్మెల్యే ఘన నివాళి

నవతెలంగాణ-పర్వతగిరి

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందంరావు అత్త గుండారపు అమ్మతమ్మ హన్మకొండలోని శ్రీలక్ష్మి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు మృతదేహాన్ని సందర్శించి ఆమె భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బొంపెల్లి దేవేందర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.



ఆర్కే టెలిఫిలీం పాటల ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ ఆర్కేటెలి ఫిలీం పాటలను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, గుర్రం కృష్ణ, చౌటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డం జనార్ధన్, వసంతరావు, బీసీ నాయకులు మార్కండేయ, బొట్ల కనకరాజు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు అత్త గుండారపు అమృతమ్మ సోమవారం మరణించగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్, దండంపెల్లి సైదులు, బోనగిరి దుర్గేష్, కల్లెడ గ్రామ పెద్దలు సంపెల్లివెంకటేశ్వర్ రావు, దొమ్మటి కొమురయ్యకొత్తపెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



రిజర్వేషన్ ఫలాలు సమానంగా పొందాలి

ఆదివాసి ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందపరిచిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను అందరూ సమానంగా అనుభవించాలని ఆదివాసి ఎరుకల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సోమవారం తలపెట్టిన లక్ష డబ్బులు-వేల గొంతులు సకల జనుల సంఘీభావ ర్యాలీకి ఆదివాసి ఎరుకల సంఘం తరపున రాజశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో అసమానతలకు గురైన ఎస్సీ, ఎస్టీ ఉప తెగలను గుర్తించి వెంటనే ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసి ఎరుకల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, నాయకులు ఓని సదానందం, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



ఆలయ అభివృద్ధికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివధి పునర్నిర్మాణం లో భాగంగా దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి గోపనపల్లికి చెందిన క్రీ. శే. బుస్సా మల్లేష్ జ్ఞాపకార్థం వారి భార్య రేణుక కొడుకు-బుస్సా నరేష్ ఆలయ పునర్నిర్మాణానికి సోమవారం రూ.లు 10,116 రూపాయలు, అదే గ్రామానికి చెందిన శెట్టి ఎల్లమ్మ జ్ఞాపకార్థం భర్త దూడయ్య కుమారుడు రవి-కామరత దంపతులు 10,116రూ.లు విరాళంగా అందజేసినట్లు ఆలయ చైర్మన్ బెల్లం రాధిక-రాజు తెలిపారు.

సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించాలి

జిల్లా వ్యవసాయ అధికారి కే అనురాధ

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని దస్తగిరిపల్లె, రుద్రగూడెం గ్రామాలను జిల్లా వ్యవసాయ అధికారి కే అనురాధ సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. రైతు భరోసా కార్యక్రమంలో సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించాలని సిబ్బందికి సూచించారు. సర్వే నెంబర్లలో ఇసుక బట్టీలు, గోదాములు, ఇండ్లు నిర్మించుకున్నట్లయితే వాటిని సాగుకి యోగం కానీ భూములుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రజిత, వ్యవసాయ విస్తరణ అధికారులు శివకుమార్, విశ్వభాను రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



వర్గీకరణకు అడ్డుపడుతున్న శక్తులను ఎదురొడ్డి పోరాడుదాం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ

నవతెలంగాణ-వరంగల్

ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడుతున్న శక్తులను ఎదురొడ్డి పోరాడుదామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకష్ణ మాదిగ అన్నారు.హైదరాబాద్ నగరంలో ఫిబ్రవరి 7న జరగనున్న లక్ష డప్పులు వేల గొంతులు సన్నాక సమావేశాన్ని విజయవంతం చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని కళాకారులు మిట్టపల్లి సురేందర్ అధ్యక్షతన హనుమకొండ వేయిస్తంభాలగుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పాటలతో నృత్యాలతో కళాకారులు నాలుగు గంటల పాటు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు నిర్దిష్టంగా ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాల రాజకీయ నాయకులు తీవ్రంగా ఒత్తిడి చేయడం వల్లనే ఉద్యోగాలలో వర్గీకరణను ఇటీవల అమలు చేయలేదని అన్నారు. రేవంత్‌రెడ్డి మాట ఇచ్చి 4నెలలు అయినా అమలు చేయకపోయాడనే అనుమానం కలిగి మరొకసారి రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కాంగ్రెస్‌లో మాలల ఆధిపత్యం విపరీతంగా ఉందన్నారు. గతంలో వెంకటస్వామి వెనుక ఉండి వర్గీకరణకు అడ్డుపడితే ప్రస్తుతం వెంకటస్వామి కొడుకులు వర్గీకరణకు అడ్డుపడుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకిస్తున్న వారి మీద చర్యలు తీసుకోరా అని ప్రశ్నించారు. మూడు దశాబ్దాల పాటు పోరాటం చేస్తున్నామని సబ్బండ కులాలు వర్గీకరణకు మద్దతిస్తుంటే కొంతమంది మాల స్వార్థపరులు వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. లక్షల కోట్లకు ఎదిగిన వెంకటస్వామి కొడుకులు వర్గీకరణ జరగనివ్వమని అంటున్నారు. వారిని రోడ్లపైన తిరగకుండా తరిమికొట్టాలని అన్నారు. గతం నుండి ఇప్పటి వరకు ఉన్న రాష్ట్రపతులు ప్రధాన మంత్రులు ముఖ్యమంత్రులు ఎస్సీ వర్గీకరణ అన్ని కమిషన్లు, న్యాయవ్యవస్థ, కమిషన్ నివేదిక, అన్ని వర్గాలు వర్గీకరణకు మద్దతునిస్తున్నాయని అన్నారు. ఎస్సీ ఉపకులాలలో ఉన్న మాలలు తప్ప అన్ని కులాలు వర్గీకరణకు మద్దతిస్తున్నాయని అన్నారు. వర్గీకరణ విషయంలో అడ్డుపడుతున్న రాజకీయ నాయకులను చిత్తుగా ఓడించాలి. వర్ధన్నపేట ఎమ్మెల్యే మాదిగల ఓట్లు వేయలేదని చెప్పినా ఆయనను భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేస్తే ఓడించాలని అన్నారు. తెలంగాణ ప్రజలు ఒక్కతాటిపైకి వచ్చి తెలంగాణను సాధించుకున్నామని, అన్ని వర్గాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఉన్నదని అందువల్ల తప్పకుండా వర్గీకరణ అమలు అవుతదని తెలిపారు. అనంతరం మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వేల గొంతులు అనే కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ 30ఏళ్ల కిందట మాదిగని చెప్పుకోవడానికి సిగ్గుపడిన మనం నేడు మాదిగాని గర్వంగా చెప్పుకుంటున్నామని అన్నారు. ఒక నాయకుడు చెప్పుతున్నాడు మాదిగ ఓట్లు వేస్తే గెలువ లేదని, ఆయనను ఊర్లోకి రాకుండా తరిమి కొట్టాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ ఐక్యత కోసం నడిపిస్తున్న మందకృష్ణను మాదిగల దైవం అని కొనియాడారు. మందకృష్ణ పిలుపునిస్తే మూకుమ్మడిగా ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్న వారి వెన్నులో వణుకుపుడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తారని అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ వర్గీకరణ ఉద్యమం మాల స్వార్థపరులకు వ్యతిరేకంగా పుట్టిందని అన్నారు. అంబేద్కర్ వాదులను తయారు చేస్తున్నామని చెప్పిన మాల స్వార్థపరులు అల్లరి మూకలను తయారు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ ప్రకాష్, కళాకారులు వరంగల్ శీనన్న, ఇస్మాయిల్, సునీల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన వెంటనే అరెస్టు చేయాలి

నవతెలంగాణ-వరంగల్

రంగారెడ్డిలో జెడ్‌పిహెచ్ఎస్ తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు కే రాములుపై అయ్యప్ప ముసుగులో దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని టిఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి నామోజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన సమయంలో శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ డిసెంబర్ 21న పాఠశాలలోకి దౌర్జన్యంగా అయ్యప్ప ముసుగులో ప్రవేశించి ప్రధానోపాధ్యాయుడు కే రాములుపై దాడి చేసిన వారిని ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని విమర్శించారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం పూస నరేంద్ర స్వామి,పిఎస్ హెచ్ఎం పాక విజయ్, డి తిరుపతి ఎస్ లక్ష్మీనారాయణ టి దేవరాజు పి రంగాచారి,జి రాజు, జే అంజయ్య, సిహెచ్ సంపత్, కే సత్యనారాయణ, కే ధనలక్ష్మి సుహాసిని బి భవాని, ఎండీ ఖలీల్, శారద, కాంతిరేఖ, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : పాఠశాలల్లో ఉపాధ్యాయులపై జరుగుతున్న అరాచక శక్తుల దాడులను అరికట్టాలని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కత్తి కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, తుక్కుగూడ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాములు పై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మజ ఉపాధ్యాయులు లక్కిరెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సంతోష్ కుమార్, అన్నదేవి, బుచ్చన్న, శోభారాణి, కొమరయ్య, హాము, జ్యోతి, వసీమసుల్తానా, శంకరయ్య పాల్గొన్నారు.



పర్వతగిరి : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ గెజిటెడ్ హెడ్మాస్టర్ రాములుపై దాడికి పాల్పడిన దుండగులను వెంటనే శిక్షించాలని కోరుతూ డిటిఎఫ్ మండల బాధ్యులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో సోమవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల అధ్యక్షులు మహంకాళి రామస్వామి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, సుభాషిని, కిషన్, నవీన్, ప్రసాద్, సలుగు రవీందర్, బైరి తిరుపతి, పిఆర్టియు మండల అధ్యక్షులు రాజు, పరశురాములు, డిటిఫ్ ఉపాధ్యక్షులు శాంతి కిరణ్, శ్రీధర్, లలితా దేవి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

జక్కలొద్దీ గుడిసెవాసుల ధర్నా

నవతెలంగాణ-కాశిబుగ్గ

జక్కలొద్ది గుడిసెవాసుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఖిలా వరంగల్ తహసీల్దార్‌కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిసెవాసుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మాలోతు సాగర్ మాట్లాడుతూ రామా సురేందర్‌నగర్ (జక్కాలొద్ది) గుడిసెవాసులకు వెంటనే ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించి, కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జక్కలొద్దిలో రామా సురేందర్‌నగర్ పేరుతో గుడిసెలు వేసుకుని మూడేండ్లు గడుస్తోందన్నారు. గత ప్రభుత్వం 58జీవో కింద గుడిసెలను క్రమబద్ధీకరించి ఇంటి స్థలాలు కేటాయిస్తామని వాగ్దానం చేసి, సర్వే కూడా నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికీ సొంత స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని వాగ్దానం చేసిందన్నారు. ఈ పథకానికి గుడిసెవాసులు అర్హులైనప్పటికీ అమలు చేయడం లేదన్నారు. పైగా గుడిసెవాసులను భయభ్రాంతులకు గురిచేస్తూ గుడిసెలు తొలగించాలని చేస్తున్న కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పేదలు ఎక్కడైతే గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారో అక్కడే ఇల్లు నిర్మించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని సాగర్ డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గుడిసెవాసుల సంఘం కార్యదర్శి గణిపాక ఓదెలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గుడిసె వాసుల సంఘం అధ్యక్షుడు రామ సందీప్ కోశాధికారి బి. కోటి ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రత్యూష వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, అనిల్, యాకన్న, పూర్ణ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు వెంకన్న, బాబు, విజయ్ నాయక్, శ్రీనివాస్, స్వప్న రేవతి దీపక్, ముంతాజ్, లావణ్య, రఘుపతి, లావణ్య దివ్య, వంశీ, జమున, సునీల్, సుభాష్, కళావతి, అనిత, పుష్ప పాల్గొన్నారు.



రూ.2,000 కోట్లకు పెరిగిన టర్నోవర్

వాణిజ్య బ్యాంకు సేవలకుధీటుగా సేవలు

అపెక్స్ బ్యాంక్ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ డిసిసిబి బ్యాంకు టర్నోవర్ రూ.893 కోట్ల నుండి రూ.2000 కోట్లకు పెరిగిందని, వాణిజ్య బ్యాంకు సేవలకు ధీటుగా డిసిసిబి సేవలందిస్తుందని రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు తెలిపారు. సోమవారం హన్మకొండలోని వరంగల్ డిసిసిబి మహాజన సభ మార్నేని రవీందర్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు 32 శాఖల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, చేనేత సహకార సంఘాలు, ఇతర సహకార సంఘాలలోని సభ్యులకు బ్యాంకు ఖాతాదారులకు ఉచితమైన సేవలందిస్తున్నామన్నారు. కేవలం వ్యవసాయ రుణాలే కాకుండా వాణిజ్య బ్యాంకుల దీటుగా అన్ని రకాల సేవలందించడం జరుగుతుందన్నారు. డిపాజిట్ల మీద ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీలు చెల్లిస్తున్నామని తెలిపారు. అందరి సహకారంతోనే బ్యాంకు టర్నోవర్‌ను గణనీయంగా పెంచుకోగలిగామన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు, అభినందనలు తెలియచేస్తున్నానన్నారు. మహాజన సభలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి చేసిన ఆడిట్ సర్టిఫికెట్, బ్యాంకు జమలు, ఖర్చులు, లాభనష్టాలు, ఆస్తులు, అప్పులను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిఇఓ వజీర్ సుల్తాన్, బ్యాంకు వైస్ చైర్మెన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు సంపెల్లి నర్సింగరావు, కంది శ్రీనివాస్‌రెడ్డి, కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, కక్కిరాల హరిప్రసాద్, చెట్టుపల్లి మురళీధర్, గుండ్రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, దొంగల రమేష్, నాయిని రంజిత్, మాడుగుల రమేష్, ఎర్రబెల్లి గోపాల్‌రావు, పోలిపాక శ్రీనివాస్, కె. నరేందర్, ఎలుగం రవిరాజు, సంజీవరెడ్డి, డిజిఎం అశోక్, నాబార్డ్ డిడిఎం చంద్రశేఖర్, మార్క్‌ఫెడ్ చైర్మెన్ రంగారావు, డిసిఓలు కోదండరాం, వెంకటేశ్వర్‌రావు, రాజేందర్‌రెడ్డి వాల్యానాయక్, సర్దార్‌సింగ్, నాగమణి, డిఎఓ విజ్ఞాన్, విజయ్‌భాస్కర్, సురేష్‌కుమార్, ఫిషరీస్ ఏడిలు హరీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



పకడ్బందీగా సర్వే చేపట్టాలి

-అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న నాలుగు పథకాల కోసం గ్రామస్థాయిలలో సర్వే పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, రైతు భరోసా, ఇంద్రమ్మ ఇండ్ల పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా సర్వే చేపట్టాలని అన్నారు. సర్వేలో నిర్లక్ష్యం వహించవద్దని ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి సర్వే పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల వివరాలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో చదివి వినిపించాలని వెల్లడించారు. గ్రామసభలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆన్లైన్లో పేరు లేని లబ్ధిదారులు గ్రామసభలలో అవసరమైన పథకాలకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట మండల ప్రత్యేక అధికారి సౌజన్య, ఎంపీడీవో సునీల్‌రాజ్, తహసిల్దార్ కిరణ్ కుమార్, ఏఎస్ఓ సుగుణ, పంచాయతీ కార్యదర్శి పోలీస్ స్రవంతి లతోపాటు పలువురు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరంలోని గోవిందరాజస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు వరయోగుల శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో సోమవారం 27వ డివిజన్ పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ ఇంతేజర్‌గంజ్ సీఐ షుకూర్ హాజరై కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవిందరాజస్వామి ఆలయంలో దాదాపు నెల రోజుల పాటు జరిగిన ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ఆలయ చుట్టుప్రక్కల పరిశుభ్రత కోసం నిత్యం శ్రమించిన కార్మికులకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మణస్వామి, అరుణ్, మురళీకష్ణ పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, శ్యామ్‌కృష్ణ, మోహన్‌రెడ్డి, యోగి, నటరాజ్, రాజేందర్, శ్రీను, జస్వీర్ సింగ్, శారద, ధనలక్ష్మి, శ్రీదేవి, శైలజ, వాణి, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ కాశిబుగ్గ

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు కేదాసి మోహన్‌ను సోమవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేదాసి మోహన్ మాట్లాడుతూ ఇటీవల తనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు వచ్చిన సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు ముందుకు తీసుకువెళ్లాలని వెంకటయ్య సూచించినట్లు మోహన్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్ పాల్గొన్నారు.



యువత క్రీడలతో పాటు సమాజాభివృద్ధికి పాటుపడాలి

నవతెలంగాణ-పర్వతగిరి

నేటి యువత క్రీడలతో పాటు సమాజాభివృద్ధికి పాటు పడాలని చింత నెక్కొండ మాజీ సర్పంచ్ గటిక సుష్మా మహేష్, మాజీ ఎంపీటీసీలు కాట్రోజు మౌనిక రాజు, కుడికాల శ్రీధర్, నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గటిక మల్లయ్యలు అన్నారు. మండలంలోని చింత నెక్కొండ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.15వేల విలువ గల షీల్డ్‌ను మాజీ సర్పంచ్ సుష్మా మహేష్, ద్వితీయ బహుమతిగా రూ.10వేల విలువగల షీల్డ్ ను మాజీ ఎంపీటీసీ మౌనిక రాజు అందజేశారు.క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులను హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గటిక మల్లయ్య అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు సమాజాభివృద్ధికి పాటు పడాలని, సమాజంలో పాతుకుపోయిన మూడనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సన్మార్గంలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్ష కార్యదర్శులు బొల్లం రాకేష్, మియాపురపు వేణుగోపాలచారి పాల్గొన్నారు.



19వ డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్‌లో సోమవారం రూ.5 కోట్ల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను కార్పోరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొండా దంపతుల సహకారంతో రూ. ఐదు కోట్ల స్మార్ట్ సిటీ, సీఎంఏ నిధులతో కమ్యూనిటీ హాల్స్, రోడ్లు, డ్రైనేజ్ కమిటీ హాల్స్ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్ సీనియర్ నాయకులు కూచన రవీందర్, వేముల నాగరాజు, గుర్రపు రాకేష్, బండారి రాజు, బ్రహ్మాచారి, జంగాలపల్లి రాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదగాలి

మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

నవతెలంగాణ-నెక్కొండ

వాణిజ్య, వ్యాపార రంగంలో ముదిరాజ్లు అభివద్ధి చెంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ముదిరాజ్ బిడ్డలకు మెపా ఎల్లవేళలా అండగా ఉంటుందని మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో దుండి అశోక్ ముదిరాజ్ మహాలక్ష్మి పూజ స్టోర్‌ను ప్రారంభోత్సవంలో దేవేందర్ పాల్గొని మాట్లాడారు. ముదిరాజ్‌లను ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలన్నారు. వినియోగదారులకు సరళమైన ధరలలో పూజా సామాగ్రిని అందించాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజ్, దుండి హరీష్, కాంగ్రెస్ యూత్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, అజయ్, నిహారిక తదితులున్నారు.

నిజాలను నిర్భయంగా రాసేది 'నవతెలంగాణ'

హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

నిజాలను నిర్భయంగా రాసేది 'నవతెలంగాణ' దిన పత్రిక అని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో 'నవతెలంగాణ-2025 సంవత్సర క్యాలెండర్'ను అడిషినల్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలపై, వాస్తవకథనాలను నిర్భయంగా రాయాలని సూచించారు. ముఖ్యంగా యువత దురలవాట్లకు లోనుకాకుండా సన్మార్గంలో నడిచే ప్రేరణ కలిగే కథనాలు రాసి సమాజ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అశోక్‌కుమార్, 'నవతెలంగాణ' సుబేదారి విలేకరి అంకేశ్వరపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మహాసభను విజయవంతం చేయండి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు అన్నారు. సోమవారం సుందరయ్యనగర్‌కాలనీలో నీ, సుందరయ్య భవన్లో మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర 4వ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక సంఘాలు, సిఐటి అనుబంధ సంఘాలు, మహిళా సంఘాలు, భారీఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంబాల స్వరూప, లోకిని స్వరూప, బొల్ల శ్రీను, షణ్ముఖం, శనిగరం రాజయ్య, అంబాల మమత, మంజుల, గోల్లె రాధా తదితరులు పాల్గొన్నారు.

సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన అడిదల బుచ్చిరెడ్డికి రూ. 92వేల విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఏరుకొండ శంకర్ బుచ్చిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని తెలిపారు. నిత్యంపేద ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పని చేస్తున్నారని కొనియడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండా ప్రవీణ్, అలువాల భాస్కర్, కల్లెపు వంశీ పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామిని దర్శించుకున్న కడియం దంపతులు

నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జునస్వామి వారిని దర్శించుకున్న స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి దంపతులు. సోమవారం శ్రీహరి పెళ్లి రోజు సందర్భంగా శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో, దేవాలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతంపలికారు. ఈ కార్యక్రమంలో టీజీక్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మఅర్చకులు నందనం భానుప్రసాద్‌శర్మ మధుశర్మ ఉప్పుల శ్రీనివాస్ పాల్గోన్నారు.

విద్యార్థులకు ఇళ్లలో కౌన్సిలింగ్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఎవరైతే హాజరు కాలేకపోతున్నారో వారి ఇళ్లల్లోకి వెళ్లి అధ్యాపకులు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సోమవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో కళాశాలకు రావడం ద్వారా ముఖ్యమైన ప్రశ్నలని నేర్చుకొని ఉత్తీర్ణత పొందవచ్చానికి తెలిపారు. వివిధ కారణాలతో ఇంటి దగ్గర ఉంటున్న విద్యార్థులకు కళాశాలకు రావాలని తెలిపారు. విద్య విద్యార్థుల భవిష్యత్తుకు నాంది అని ఈ నలభై రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు.ఈకార్యక్రమంలో అధ్యాపకులు సునిల్, కుమార్, వేణు, హిమబిందు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో 1999-2000 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యా ర్థులు పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. 25ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకోవడం ఆనంద దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు ప్రిన్సిపల్ శ్రీరాంరెడ్డి, రమేష్, శోభ రాణి, రవీందర్ అధ్యక్షతన పూర్వ విద్యార్థులు గుర్రం వేణు ,గోపు మల్లికార్జున్, నర్సిరెడ్డి, తోట రామకృష్ణ, గోని అశోక్, తదితరులు పాల్గొన్నారు.

'నవ తెలంగాణ' ప్రజలపక్షం : సీఐ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రజలపక్షం వైపే నవతెలంగాణ పత్రిక ఉంటుందని ఎలుకతుర్తి సీఐ పులి రమేష్ అన్నారు. సోమవారం నవతెలంగాణ క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలో ప్రజాశక్తి, ప్రస్తుతం నవతెలంగాణ పత్రిక పేదప్రజల పక్షపాతి అని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ, పేద ప్రజల సమస్యలు ప్రభుత్వం దష్టికి ఎల్లప్పుడూ తీసుకువెళ్తూ, ప్రజలసమస్యలను తీర్చడంలో ముందుంటుందని పేర్కొన్నారు. సిఐటియు, హమాలి సంఘం, కార్మికులకు ఎప్పుడు అండగా ఉంటూ, వారి బాగోగులు చూసే ఏకైక పత్రిక నవ తెలంగాణ దినపత్రిక అని తెలిపారు. ఆయనవెంట వంగర ఎస్సై గొలిపల్లిదివ్య, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సుక్కినే సంతాజి, పోలీసులు,సదానందం,అన్నరాజు,రాజు, తదితరులున్నారు.

ప్రజలకు అందుబాటులో తపాలా సేవలు

నవతెలంగాణ-ఆత్మకూరు

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పరకాల ఉప విభాగం పర్యవేక్షకు డు అనంత రామ్ నాయక్ ప్రజలను కోరారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని తపాలా కేంద్రం ను పరకాల ఉప విభాగము పర్యవేక్షకుడు అనంత రామ్‌నాయక్ ఆకస్మితంగా తనిఖీచేశారు.ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎం టి.కృష్ణ,శివకుమార్, సాంబయ్య,రాజు,ప్రవీణ్, సోమేశ్వర్, వెంకటేష్, యూసఫ్‌పాష, విద్యాసాగర్, సాయికృష్ణ, రమేష్‌బాబు, రమేష్, బీపీఎంలు, ఏబీపీఎంలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక ప్రదర్శనకు తరలిన నాయకులు



నవతెలంగాణ-కమలాపూర్

ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని కోరుతూ హనుమకొండ జిల్లాలో నిర్వహించే వెయ్యిగొంతులు లక్ష డప్పుల సన్నాహ ప్రదర్శనను విజ యవంతం కోసం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మేధావులు, డప్పు కళాకారులు బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలనే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ, ఎమ్మెస్పి జల్లా కార్యదర్శి శనిగరపు రవేందర్‌మాదిగ, ఎమ్మెస్పి జిల్లా నాయకులు నద్దునూరి ప్రసాద్, ఇనుముల చంద్రమౌళి, చేరిపెల్లి ఉపేందర్, ఇసంపెల్లి రమేష్, నాగరాజు మాదిగ, అంకిల్ల రాజమల్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులు తొలగించాలని కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా రోడ్డు ప్రక్కన నడుపుతున్న మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్, కొప్పులగ్రామంలో శ్రీ సాయి వైన్సును తొలగించాలని సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా పబ్లిక్ ఏరియాలో ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు తిరిగే రహదారికి ఆనుకొని వైన్షాపులు పెట్టి నడుపుతున్నారని దీంతో ప్రజలు, విద్యార్థులు. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రోడ్డు ప్రక్కన ఉన్న మద్యం షాపులను తొలగించాలని శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికలో అలసత్వం వహించవద్దు : కలెక్టర్ ప్రావీణ్య





శాయంపేట, పత్తిపాకలో రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు అలసత్వం వహించకుండా ప్రతి ఒక్క లబ్ధిదారులని సంక్షేమపథకాలు అందేలా పని చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. సోమవారం మండలంలోని శాయంపేట, పత్తిపాక గ్రామంలోని రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల దరఖాస్తులను, పథకాల అమలుకు కొనసాగుతున్న సర్వేను పరిశీలించారు పత్తిపాకలో అధికారులతో గంట పాటు రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈనెల 21 నుంచి 24వ తేది వరకు నిర్వహించనున్న గ్రామసభల్లో వచ్చే దరఖాస్తులను స్వీకరించడంతోపాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్లు అధికారులకు వివరించారు. దరఖాస్తులన్ని పరిశీలించిన తర్వాతే అర్హులైన లబ్దిదారులు తుది జాబితాను ప్రకటించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి రైతులకు రైతు భరోసా అందనుందని, భూమిలేని నిరుపేదలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించనున్నట్లు తెలిపారు.

వ్యసాయ భూములను నాలాగా మార్చి గహ ని ర్మాణాలు చేసుకున్న భూములను రైతు భరోసాకింద తొలగించాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డుల జారీ విషయంలో అపోహలు పెట్టుకోవద్దని అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పకడ్బందీగా సర్వే చేస్తున్నారని, ఎలాంటి పొరపాట్లు లేకుండా లబ్దిదారులకు పథకాలు అందించేందుకు అధికార యంత్రాంగం కషి చేస్తుందని తెలిపారు. గ్రామసభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

మండలంలోని మాందారిపేట గ్రామ శివారులోని కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాలలోని ఉపాధ్యాయులను పిలిచి వారి హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం వంటసామాగ్రిని, నిత్యవసర సరుకులను, కూరగాయలను, భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కస్తూరిభా గాంధీ పాఠశాలలో భోజనం బాగుందని వంట నిర్వాహకులను ప్రశంసించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన స్టడీ మెటీరియల్సు కలెక్టర్ ప్రావీణ్య విద్యార్థులకు పంపిణీ చేశారు.

అర్హులకే అందించాలని వినతి

ప్రజా పాలన దరఖాస్తుల తనిఖీ కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు శాయంపేట మండలానికి వచ్చిన హన్మకొండ జిల్లా కలెక్టర్‌ను బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్), దళిత సంఘాల ప్రతినిధులు మారపల్లి సుధాకర్ (డాన్), మారపేల్లి విజయ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా అర్హులైన కుటుంబాలకు ఈ సంక్షేమ పథకాలు చేరే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) మరియు దళిత సంఘాలు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు కలెక్టర్ కి తెలియజేశారు.

ఈ కార్యక్రమాల్లో డిపిడీ రమాకాంత్ డిడబ్ల్యూ మండల స్పెషల్ ఆఫీసర్ జయంతి ఆర్టీఓ నారాయణ, పరకాల ఏసీపీ సతీష్ బాబు, తహసిల్దార్ సత్యనారాయణ. ఎంపిడివో ఫణిచంద్ర, ఎంఈవో భిక్షపతి, ఏఓ గంగాజమును ఎంపివో రంజిత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న దంపతుల అరెస్టు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆర్టీసీ బస్ ప్రయాణికులే లక్ష్యంగా చోరీలకు పాల్పడతున్న భార్య భర్తలను హనుమకొండ పోలీసులు అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 8లక్షల 50వేల రూపాయల విలువల గల 100 గ్రాముల 5మిల్లీ గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన దంపతులు ములుగు జిల్లా తాడ్వాయి మండలం, కాటారం గ్రామం, ప్రస్తుతం హనుమకొండ కుమార్‌పల్లి నివాసం వుంటున్న చెల్ల స్వప్న, మద్దూరి సత్యనారయణ లుగా గుర్తించడం జరిగింది. ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసీపీ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన దంపతుల్లో భర్త అయిన సత్యనారయణ కుల వత్తి చేసుకుని జీవిస్తుండగా, భార్య స్వప్న దివ్యాంగురాలు కావడంతో ఇంటి వద్దే వుండేది. సత్యనారయణకు వచ్చే అదాయం జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలన్నారు. ఇందు కోసం ఈ కిలాడీ దంపతులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీలకు పాల్పడేందుకు సిద్దపడ్డారు. ఇందులో భాగంగా నిందితులు మొదటగా గత సంవత్సరం ఫిబ్రవరి, మార్చ్ నెల మరియు డిసెంబర్ నెలలలో హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న మహిళ, వద్దురాలి మెడలోని బంగారు పూస్తేల త్రదులను నిందితురాలు స్వప్న చోరీ చేసి తన భర్తకు అంద జేసింది. ఈ దంపతులు గత నెల డిసెంబర్ నెలలో మారో మారు హనుమకొండ బస్టాండ్‌లో ఒకే రోజు బస్సు ఎక్కే క్రమంలో ఇద్దరు మహిళలల మెడల్లో, సైడు బ్యాగులో బంగారు అభరణాలను చోరీ చేసారు. చోరీ చేసిన సోత్తును నిందితులు తాము నివాసం వుంటున్న ఇంటిలోనే భద్రపర్చేవారు.

ఈ చోరీలపై అప్రమత్తమైన హనుమకొండ పోలీసులు సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా సూచనల మేరకు హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు.



పోలీసులకు అందుబాటులో టెక్నాలజీని వినియోగించుకోని బస్టాండ్లలో చోరికి పాల్పడుతున్న కిలాడీ దంపతులను గుర్తించారు. ఇందులో భాగంగా చోరీ చేసిన చోరీ సోత్తును విక్రయించి సొమ్ము చేసుకోవాలని నిందితులు ఈ రోజు హనుమకొండ ట్యెలర్స్ స్ట్రీట్‌లో నడిచి వెళ్ళుతున్న సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఈ దంపతులపై అనమానంగా అపి తనికి చేయగా వారి వద్ద బంగారు నగలు గుర్తించిన పోలీసులు కీలాడీ దంపతులను అదుపులోకి తీసుకోని విచారించగా వీరు పాల్పడిన చోరీలను అంగీకరించారు. నిందితుల పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన హనుమకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, అడ్మిన్ యస్. ఐ అశోక్ కుమార్, క్రైమ్ ఎస్.ఐ కిషోర్, ఎ.ఓ సల్మాన్‌పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు నారాయణ, రాహుఫ్, కానిస్టేబుళ్ళు మహేష్, అశోక్, వీరన్న భాస్కర్‌లను ఏసీపీ అభినందించారు.

అంతర్జాతీయ గణిత కాన్ఫరెన్స్‌లో రామన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నయీంనగర్



అసోసియేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ మాథమేటిక్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్ వివిధ గణితశాస్త్ర అంశాలపై పోటీలను మైసూర్ వేదికగా నిర్వహించిన వివిధ కళాశాలలు పాఠశాల విద్యార్థులను గణిత శాస్త్ర అంశాలపై చర్చకు ఆహ్వానించినట్లు కరస్పాండెంట్ రాజేష్ కుమార్ రామినేని తెలిపారు. సుబేదారి రామన్ స్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంనలుమూలల నుండి గణిత మేధావులు ఎందరో పాల్గొన్న ఈ సమావేశంలో రామన్ విద్యార్థులు, సిరి చందన, యుక్తశ్రీ 9వ తరగతి విద్యార్థులు- ఫ్రం శేప్స్‌టు సొల్యూషన్ - జామెట్రిక్ ఇన్ సైట్స్ ఇష్ట ఆన్ ఇక్వేషన్, 10 తరగతి విద్యార్థులు ప్రణయ్. సాయి శ్రీకర్ష ఎక్స్ ప్లోరింగ్ ఎ ట్రయాంగిల్ ప్రాబ్లం అవాలైజింగ్ వేరియంట్స్ అండ్ మోడిఫికేషన్స్, సూర్యవైష్ణవి, లాస్యాలు ఇన్వెస్టిగేటింగ్ ద అనామలస్ బిహేవియర్ ఇన్ ఎ జమెట్రిక్ సీక్వెన్స్ ఆఫ్ పోలీగోన్స్, మోహిత్, రమణీశ్లలు మాస్టరింగ్ దబేస్3 నంబర్ సిస్టమ్-ఎఫన్ అండ్ ఇంటరాక్టివ్ అప్రోచ్ విత్‌కార్డ్స్,సంజన,రచనాలు సింప్లిఫైయింగ్ కాంప్లెక్సిటి- ఇన్నోవేటివ్ మెథడ్ ఫర్ డివిజబిలిటీ బై7అను అంశాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్స్ ఇచ్చి గణిత శాస్త్ర పండితుల మన్నలను పొందినారు అన్నారు. తదుపరి జరిగిన క్విజ్ పోటీలో గణిత ఉపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి నేతత్వంలో పాల్గొని జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రదర్శనతో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతిని పొందినారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పురుషోత్తం తీర్థాల, మడికొండ ప్రిన్సిపల్ స్రవంతి, హన్మకొండ ప్రిన్సిపల్ రజిత విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం, ప్రజలకు వారధిగా 'నవతెలంగాణ'

నవతెలంగాణ-కమలాపూర్



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా 'నవ తెలంగాణ' పత్రిక పనిచేస్తుందని తాసిల్దార్ సురేష్ అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో త హసిల్దార్ సురేష్, సీఐ హరికృష్ణ, ఎంపీడీవో గుండె బాబు చేతుల మీదుగా 'నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్ 2025' ఆవిష్కరించారు. సందర్భంగా తాసిల్దార్ సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా నిరంతరం నవ తెలంగాణ పత్రిక పనిచేస్తుందని పూర్తి చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమస్యలను అధికారం దృష్టికి తీసుకుపోవడంలో నవ తెలంగాణ పత్రిక ముందంజలో ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ నవతెలంగాణ' దినపత్రిక సీపీఐ(ఎం) అనేక ట్రేడ్ యూనియన్ల సమస్యలకు పరిష్కార మార్గాలు చూపేందుకు ముందు వరు సలో ఉండే దినపత్రిక అన్నారు. కార్మికులు ఎదుర్కొనే ప్రతి సమస్యకు ముందు వరుసలో ఉండి వారికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం తన కర్తవ్యాలను గుర్తుచేసే విధంగా ప్రచురణలు ఉంటాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు బాలసాని దేవేందర్‌గౌడ్, తాళ్ల శ్రీనివాస్, కొలుగురి రాజ్ కుమార్, నవతెలంగాణ రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు.


కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఫ్రీ ఆధార్ సేవలు

నవతెలంగాణ-సుబేదారి

49 డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఫ్రీ ఆధార్ సేవలు అందిస్తున్నట్లు నిర్వాహకులు రాంప్రసాద్ తెలిపారు. ప్రకాష్ రెడ్డి పేట ఆటో స్టాండ్ వద్ద ఉన్న మీసేవ లో ఈ నెల 17 నుంచి 20 వరకు ఆధార్ శిబిరం నడుస్తుందన్నారు.

వేయిస్తంభాల గుడిలో నేతల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఎస్సీవర్గీకరణ అమలు కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగతో కలిసి హన్మకొండ వేయిస్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం డప్పువాయిద్యాలతో, కళాకారులతో కలిసి సకల జనుల సంఘీభావ ర్యాలీలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, గాయకులు మిట్టపల్లి సురేందర్, ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఈ నెల 25,26,27 తేదీల్లో సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర మహాసభలను దిగ్విజయం చేయాలని సీపీఐ(ఎం) హసన్‌పర్తి మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు పిలుపునిచ్చారు.సోమవారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర సీపీఐ(ఎం) 4వ మహాసభ పోస్టర్ మండలం కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హామీ చేసిన మహిళలకు ప్రతీనెల ఇస్తానన్న రూ.2500లు, రైతుకూలీలకు ఇస్తానన్న రూ. 12వేలు, రైతుభరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రతీ కార్యకర్త మహాసభలకు తరలి వచ్చి దిగ్విజయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు గబ్బెట సతీష్, జూకంటి పద్మ, నేరెళ్ల చంద్రమౌళి, వేలు సుమన్, వేలు రజిత, ఎం.మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా ఉండాలి

- 'నవతెలంగాణ' క్యాలెండర్ ఆవిష్కరణలో రాజభద్రయ్య



నవతెలంగాణ-హసన్‌పర్తి

వార్తా పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా ఉండాలని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బండెల రాజభద్రయ్య అన్నారు. సోమవారం మండలంలోని భీమారంలో 'నవతెలంగాణ దినపత్రిక-2025 నూతన క్యాలండర్'ను రాజభద్రయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ సమాజానికి ఉపయోగకరమైన వార్తలు అందించడంలో 'నవతెలంగాణ' దినపత్రిక పాత్ర ఎంతో గణనీయమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండెల రాజభద్రయ్య, బొడ్డు ప్రసాద్, ఉసిల్ల నర్సింగరావు, పుల్ల కిరణ్, తండ హరీష్, తండరాజేష్, బామండ్లపెల్లి మహేష్, నవతెలంగాణ విలేకరి బాబు తదితరులు పాల్గొన్నారు.

దద్దరిల్లిన లక్ష డప్పుల ప్రదర్శన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ జిల్లా కేంద్రంలో సోమవారం వేయి స్తంభాల దేవాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు లక్ష డప్పులు, వెయ్యిగొంతుల భారీ ర్యాలీ మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష డప్పుల ప్రదర్శన కార్యక్రమం దద్దరిల్లింది. ఈ సందర్భంగా మందకష్ణ మాదిగకు భారీ గజమాలతో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీవర్గీకరణ చేసేంతవరకు ఉద్య మాలను కొనసాగిస్తూనే ఉంటామని నాయకులు తెలిపారు.ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డప్పుల వేల గొంతుల సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన టిఎన్‌జీవోస్

నవతెలంగాణ-సుబేదారి



హన్మకొండ జిల్లాకు విచ్చేసిన ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్నను టీఎన్జీవో హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నేతలు మర్యాదపూర్వకంగాకలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఉద్యో గులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని తన దృష్టికి తీసుకువస్తే ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని, ఉద్యోగులకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి బైరి సోమ య్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, గౌరవ అధ్యక్షులు శ్యాం సుందర్, కేంద్ర సంఘం నేతలు రామునయక్ , లక్ష్మీ ప్రసాద్, జిల్లా ఉపాధ్య క్షులు రాజేష్‌ఖన్నా,రాజీవ్, అనూ ప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల బహుకరణ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్ర భుత్వ బాలుర ఉన్నత పాఠ శాలలో 1973-74లో 10వ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు 8 కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు వనం వెంకటేశ్వరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు చదివిన పాఠశాలను గుర్తించు కొన్ని మౌళిక అవసరాలను గుర్తిం చి సాయం చేయడం చాలా గొప్ప విషయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో యెంగల భిక్షపతి, బోల్లోజు కష్టమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తాడిచర్ల కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సోమవారం దాతల సహకారంతో కళాశాల ప్రిన్సిపాల్ విజయ దేవి, మాజీ ఎంపీపీ చింతల మలహర్‌రావు మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించారు. మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాలు, అసోసియేషన్ సభ్యులు, వివిధ ట్రస్ట్ సభ్యులు, యజమానులు సేవా దృక్పథంతో దాతలు ముందుకు వచ్చి ఈ కార్య క్రమానికి సహకారం అందిస్తున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజనం వల్ల మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడం కోసం విద్యార్థుల్లో హాజరు శాతం పెంచడానికి దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు: గ్రామీణ వైద్యుడు కుక్కడపు అశోక్, కట్టే కోళ్ల కుమార్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బండారు వెంకట రత్తమ్మకు మంత్రి సీతక్క ఘన నివాళి

నవతెలంగాణ - ములుగు



ములుగు పట్టణ కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ బండారు హరినాథం మాతృమూర్తి బండారు వెంకట రత్తమ్మ ప్రథమ వర్ధంతికి సోమవారం రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ద్ధి, గ్రామీణ నీటిపారుదల స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణపై సోమవారం ఐడీఓసీ కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొదటిదశలో క్షేత్ర స్థాయి విచారణ సజావుగా, సక్రమంగా చేశారని అదే స్ఫూర్తితో గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభల్లో ఇందిరమ్మ ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 72 గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 26వ తేది నుండి రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణకు ప్రత్యేకంగా 4 కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. పరిశీలన అనంతరం అర్హులైన కుటుంబాల ముసాయిదా జాబితా ప్రదర్శించాలని తెలిపారు. తుది జాబితాకు గ్రామ సభ ఆమోదం పొందాలని, జాబితాలో అభ్యంతరాలు ఉంటే స్వీకరించాలని తెలిపారు. గ్రామసభలు నిర్వహణపై ప్రచారం చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, డీఆర్డీఓ నరేష్, డిపిఓ నారాయణరావు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

గ్రామసభలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు

టేకుమట్ల : గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రజలకు తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని, ఇందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. సోమవారం టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి గ్రామ పంచాయతీల్లో నేటి నుంచి జరుగనున్న గ్రామసభల ఏర్పాట్లు పరిశీలించారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయనున్నదన్నారు. 16వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయం చేయని భూముల సమగ్ర సమాచారం సేకరణ చేసారని తెలిపారు. 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. విధులు నికేటాయించిన సిబ్బంది, అధికారులు తప్పనిసరిగా గ్రామసభల్లో పాల్గొనాలని ఎలాంటి. మినహాయింపు లేదని అన్నారు. అంతకు ముందు రాఘవవరెడ్డిపేటలో వంగా మల్లయ్య ఇంటి వద్ద జరుగుతున్న విచారణ ప్రక్రియను తనిఖీ చేశారు. నమోదులు పరిశీలించి, వంగా మల్లయ్య ఇచ్చిన సమాచారం వాస్తవమా కాదా మల్లయ్యను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



మహిళల ఆర్థికవృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

- మంత్రి ధనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, మహిళా సంఘాల సభ్యులు అన్ని రంగాల్లో ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ దివాకర, ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్ సంపత్‌రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ మహిళా క్యాంటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్పొరేట్ కంపెనీల సహాయంతో 8 గ్రామాలను దత్తత తీసుకొని రెండున్నర కోట్ల రూపాయలతో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, అన్ని గ్రామాలలో రోడ్డు డ్రైనేజీ పనులను చేపట్టి ఏడాదిలో పూర్తి చేస్తామని అన్నారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ నిర్మాణ పనులు రూ.5కోట్ల11లక్షలతో హైటెక్ తరహాలో నిర్మించనున్నట్టు తెలిపారు. ఏటూర్ నాగారంలో బస్ డిపో ఏర్పాటు కోసం రూ.7కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యాటక ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. యోనిస్కో గుర్తింపు పొందిన రామప్ప తో పాటు లక్నవరం, సమ్మక్క సారలమ్మ జాతర, బొగత జలపాతం పర్యాటకులను ఆకట్టుకునేలా బ్లాక్ బెర్రీని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. జిల్లాలోని నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పొందడానికి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్, డీపీఓ దేవరాజ్, ఏపీడీ బాలస్వామి, కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



గోవిందరావుపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సింక్రొని, ఓపెన్ టెక్స్ సంస్థల సహాయ, సహకారాలతో నిర్మాణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల విద్యార్థులకు సోమవారం సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై విద్యార్థులకు 130 సైకిళ్ళు పంపిణీ చేశారు. అలాగే ఎల్బీనగర్ గ్రామంలో బోర్‌వెల్ ప్రారంభించారు. అ నంతరం సీతక్క మాట్లాడుతూ సింక్రోని, ఓపెన్ టెక్స్ సంస్థలను సహాయ సహకారాలు, నిర్మాణ స్వ చ్ఛంధ సంస్థ సేవలను కొనియాడారు. మారుమూ ల వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతం ములుగును అభి వృద్ధి చేయడానికి స్వచ్ఛంధ సంస్థలను పిలవడం జ రిగిందని అన్నారు. అందులో భాగంగా గత రెండు నెలల క్రితం వచ్చి ములుగు నియోజకవర్గంలో ఆ రు గ్రామాలను దత్తత తీసుకున్నారని అన్నారు. కనీస బస్ సౌకర్యం లేని గ్రామాలు, ఆర్థికంగా, నాగరికతకు దూరంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలను పెద్ద వ్యాపార వేత్తలు, సినీ ప్రముఖులు, కార్పొరేట్ కంపెనీలు కూడా దత్తత తీసుకొని అభివృద్ధి చేయా లని కోరారు. ప్రైవేట్ కంపెనీలతో ఏజెన్సీ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నామని అన్నారు. జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, గోవిందరావు పేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, సంస్థ సభ్యులు మయూర్, ప్రియ పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖలో ప్రక్షాళన జరగాలి

- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



జిల్లా విద్యాశాఖలో అవినీతిపై ప్రక్షాళన జరగాలని జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఉపాధ్యాయులు అన్నారు. సోమవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కని కలిసి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఐక్య ఉపాధ్యాయ పోరాట కమిటీ ఉపాధ్యాయులు ఏసీజీఈ, జిల్లా సైన్స్ అధికారిగా పనిచేస్తున్న అప్పని జయదేవ్ చేస్తున్న అవినీతి అక్రమాలపై మంత్రికి వివరించారు. ఉపాధ్యాయుల సర్దుబాటులో ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలలో మాస్ కాపీయింగ్ ప్రోత్సహిస్తూ వేలాది రూపాయలు అక్రమంగా వసూలు చేశాడని అన్నారు. పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ కాంటింజెన్సీ నిధులను దుర్వినియోగం చేసినట్టు ఆరోపించారు. అనేక సంవత్సరాలుగా విద్యా బోధనను మరిచి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలోలో డిప్యూటేషన్‌పై పనిచేస్తూ పైరవీకారులుగా మారుతున్న ఉపాధ్యాయుల అక్రమాల గురించి వివరించారు. ఇటీవల 25 మంది ఉపాధ్యాయులను అక్రమంగా ఏజెన్సీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతాలకు ఇతర జిల్లాలకు డిప్యూటేషన్ పంపించినట్టు చెప్పారు. వీటిని రద్దుచేసి మారుమూల ప్రాంత విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ దిలీప్ మ్యూచువల్‌పై వెళుతున్న ఉపాధ్యాయుల నుండి డబ్బులు వసూలు చేస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్నట్టు చెప్పారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖలో కంప్యూటర్లు గల్లంత కావడం ల్యాప్టాప్‌లు మాయం కావడంపై సమగ్ర విచారణ జరిపి దోషుల పై చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనల ప్రకారం భర్తీ చేయాల్సిన క్వాలిటీ కోఆర్డినేటర్ నియామకాలు సీనియార్టీ ప్రకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర జిల్లా నాయకులు చాప బాబు వాసుదేవ రెడ్డి గన్ రెడ్డి ఆదిరెడ్డి, ఉప స్వామి తదితరులు పాల్గొన్నారు.



కదంతొక్కిన కల్లుగీత కార్మికులు

- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని
- కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా
- కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం

నవతెలంగాణ - ములుగు



కాంగ్రెస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర కమిటీపిలుపులో భాగంగా సోమవారం డీఎల్ఆర్ పంక్షన్ హాల్ నుండి 200మందితో ర్యాలీగా మెయిన్ రోడ్ మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు వెళ్లి అక్కడ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందించారు. అనంతరం రుద్ర బోయిన మల్లేష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పులి నర్సయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గుండెబోయిన రవి గౌడ్ మాట్లాడారు. వృత్తి చేస్తున్న అందరికి ఏజెన్సీ నాన్ ఏజెన్సీ తేడా లేకుండా సేఫ్టీ మోకులు, బైక్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రద్దైన సొసైటీలను పునరుద్ధరణ చేయాలని, ఎస్సీ సర్టిఫికెట్‌లు జారీ చే యాలన్నారు. పెండింగ్ ఎక్స్ గ్రేషియా, తాడి కార్పొరేషన్ నిధులు విడుదల చే యాలన్నారు. ఎక్స్ గ్రేషియా విధానం సులభతరం చేయాలన్నారు. తాటి చెట్ల పెంపకం కోసం ప్రతి సొసైటీకి 10 ఎకరాల భూమి ప్రభుత్వం కొనివ్వాలని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన కల్లు గీత కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా వృత్తి పింఛన్ రూ.4 వేలు ఇవ్వాలని కోరారు. జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు చేసి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. గీత కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామ ని అన్నారు. ఈ కార్యక్రమంలో లోడే శ్రీనివాస్‌గౌడ్, గడ్డం శ్రీధర్‌గౌడ్, జక్కు రాజు గౌడ్, కాసగాని స్వామిగౌడ్, ఐలుమల్లుగౌడ్, బండపల్లి సాంబయ్యగౌడ్, బుర్ర జ నార్దన్‌గౌడ్, దేసిని రమేష్, బుర్ర ప్రభాకర్‌గౌడ్, కోటగిరి సురేందర్‌గౌడ్, పులి రమేష్‌గౌడ్, మూల రత్నాకర్‌గౌడ్, శోభన్‌గౌడ్, రాజుగౌడ్, వెంకన్నగౌడ్, రాజ సమ్మయ్య బాబుగౌడ్, రవిగౌడ్, 200 మంది కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని, కాంగ్రెస్ భూపాలపల్లి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ తెలిపారు. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డు లో జరిగిన కార్యక్రమంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కు అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని తెలిపారు. భూపాలపల్లి పట్టణ ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దని తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశాలు జారిచేసినట్లు వివరించారు. ప్రస్తుతం రేషన్ కార్డ్‌ల లబ్ధిదారుల జాబితా సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే ఆధారంగా తయారు చేసిందని అన్నారు. ఇది తుది జాబితా కాదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 ప్రతిష్టాత్మక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి అమలుకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కారులు అందించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి కొర్రి శ్రీనివాస్, నాయకులు చంద్రమౌళి,ప్రభుదాసు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వర్తక సంఘం సన్మానం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ శ్రీ శ్రీనివాస వర్తక సంఘం ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి వర్తక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అయితు రమేష్, అధ్యక్షులు పుట్టపాక కిరణ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లారు. దానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ వర్తక సంఘం కార్యాలయానికి. చెల్పూర్ గ్రామంలోని వ్యాపారులు, రైతుల కోసం ఎస్బిఐ బ్యాంకు ఏర్పాటు సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. చెల్పూర్ ప్రజల అవసరార్థం బస్టాండ్ నిర్మాణం కూడా చేపిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎస్ అశోక్ కోశాధికారి పి రవీందర్ గౌరవ అధ్యక్షులు ముప్పిరోజు రమేష్, బొడిగె చంద్రమౌళి ఉపాధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్, గడి రాజబాబు, పెండ్యాల రఘుపతి, దుంప నర్సయ్య, ముప్పిడోజు శ్రీనివాం, గుగ్గిళ్ల మధుకర్, వర్కింగ్ ప్రెసిడెంట్స్, ముప్పిడోజు రాజు, ఆవుల శంకర్, అడ్డగుడి రాజేందర్, క్యాతరాజు సంతోష్, సంయుక్త కార్యదర్శి పట్టెం భద్రయ్య, ప్రచార కార్యదర్శులు గిద్దమారి సుధాకర్, గడ్డం ఇజ్జిగిరి, తదితరులు పాల్గొన్నారు.

బ్రాంచ్ సెక్రటరీగా బాసనపల్లి కుమార్

నవతెలంగాణ -కోల్ బెల్ట్



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీగా బాసనపల్లి కుమార్ నియమితులయ్యారు. ఆదివారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో టీబీజీకేస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి ఆదేశాల మేరకు బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కే టి కే -6 గని పిట్ సెక్రటరీగా సేవలందించి, గని కార్మికులతో పాటు ఏరియాలో అందరి మన్ననలు పొందిన కుమార్‌కు పదవి దక్కడం పట్ల పలు వురు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టిన సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, బ్రాంచ్ ఉపాధ్యక్షులు సమ్మయ్యలకు కృతజ్ఞ తలు తెలిపారు. కుమార్ తో పాటు మరో ముగ్గురు బ్రాంచ్ సెక్రటరీలను, 11 మంది అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలను, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, 8 మంది ఆర్గనైజింగ్ సెక్రటరీలను, స్పోక్ పర్సన్, 20 మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌ను, మైనింగ్ ఇంచార్జ్, ఏరియా క్లరికల్ ఇంచార్జ్, ఎస్సీఎస్టీ ఇన్చార్జి లను నియమిస్తూ రాజిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు నల్లబెల్లి సదానందం, కేంద్ర జాంట్ సెక్రెటరీ రత్నం అవినాశ్, అన్నిగనుల పిట్ సెక్రెటరీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

- గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్
- రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల సుధాకర్

నవతెలంగాణ-వెంకటాపురం



జీవో 51 మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ ఎం ప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో వై రంజిత్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన కార్మికులను క్రమ బద్ధీకరించి స్పెషల్ స్టేటస్ కల్పించాలని కోరారు. గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్. మండల కార్యదర్శి చారి, పంచాయతీ కార్మికులు శ్రీనివాస్, రాంప్రసాద్, బుచ్చిబాబు, జనార్ధన్, సురేష్, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, వెంకటేష్, సుందర్రావు, శాంతమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

- ఎస్సై ఎ కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని ప్రాజెక్టునగర్ గుత్తికోయ గిరిజనులకు ఎస్పీ శబరీష్ ఆదే శాల మేరకు స్థానిక ఎస్సై ఏ కమలాకర్ సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులకు సహ కరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని అన్నారు. సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. గూడెం లోకి అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమా చారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, తగిన పారి తోషకం అందిస్తామని తెలిపారు.



పీఎం కుసుమ్‌పట్ల గిరిజనులకు అవగాహన కల్పించాలి

- ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కుసుమ్ పథకాన్ని క్షేత్రస్థాయిలో గిరిజనులకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో పీఎం కుసుమ్‌పై పీఓ పెసా మొబిలైజర్లు, ఇతర అధికారులతో సమీక్షించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ అధికారులు గిరిజన గ్రామాల్లో గిరిజన రైతులకుఅవగాహన సదస్సు నిర్వహించి మరింత లోతుగా ఈ పథకాన్ని తీసుకెళ్లాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 4 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా 4 ఎకరాలు కలిగి ఆర్ఓఎఫ్ఆర్ పట్టా లేదా రెవెన్యూ పట్టా కలిగి, సబ్ స్టేషన్‌కు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న భూములను 25 సంవత్సరాలకు లీజుకు తీసుకొని, ఎకరానికి ఏటా రూ. 12 500 చెల్లిస్తామన్నారు. ఆ భూమిలో సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పుతామని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వాహణ చేపట్టి వారిని ఆర్థికంగా ఎదిగేలా ఈపథకాన్ని రూపొందించారన్నారు. ఆసక్తి కలిగిన ఆర్ఓఎఫ్ఆర్, రెవెన్యూ పట్టా కలిగిన రైతులు ఐటీడీఏ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈనెల 25వ తేదీలోపు రైతులను గుర్తించాలని, 27వ తేదీన మండలాల వారీగా మరోసారి మొబిలైజర్లతో సమావేశం చేపట్టి ముమ్మరంగా దరఖాస్తులు వచ్చేలా చూడాలన్నారు. ఏఓ రాజ్‌కుమార్, డీటీ అనిల్, వెంకన్న, పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ పాల్గొన్నారు.



హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి
- ఘనంగా సుందరయ్య నగర్ 3వ వార్షికోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

పేదలు ఇండ్ల స్థలాల కోసం ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పస్రా గ్రామంలోని సుందరయ్య నగర్‌లో 3వ వార్షికోత్సవ సభ కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగ సూడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ సుందరయ్య నగర్‌లో 3వ వార్షికోత్సవం జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. పేదలందరూ పట్టాలు సాధించేంతవరకు పోరాడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని విస్మరించిందని మండిపడ్డారు. ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాలనీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అనంతరం 3వ సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి సుందరయ్యనగర్ వాసులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి గ్రామపంచాయతీ ముందు ఆందోళన చేశారు. కాలనీలో ఇల్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరి ఇంటిని గ్రామపంచాయతీలో నమోదు చేసి ఇంటి నెంబర్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి పొదిల్ల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మండల కమిటీ నాయకులు అంబాల మురళి, ఉపేంద్రచారి, సూర్యనారాయణ, సప్పిడి ఆదిరెడ్డి జిట్టబోయిన రమేష్, కందుల రాజేశ్వరి, మంచాల కవిత, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కారం రజిత, గ్రామ కమిటీ నాయకులు వల్లపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ మాస్టర్‌ప్లాన్ కోసం డ్రోన్‌సర్వే

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ

జనగామకు కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనుండగా, ఇందుకు సంబంధించిన డ్రోన్ ఏరియల్ సర్వే కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల మినీస్టేడియంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అమత్ 2.0 పథకంలో భాగంగా నూతన మాస్టర్‌ప్లాన్‌ల తయారీ కోసం జనగామ మున్సిపాలిటీని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని నివాస, వాణిజ్య, వ్యవసాయ భూముల గుర్తింపు, అభివృద్ధి, ఇతర అంశాల పరిశీలన కోసం డ్రోన్ ఏరియల్ సర్వేను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పట్టణానికి సంబంధించిన సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించేందుకుగాను డ్రోన్ కెమెరాలతో పాటు అధునాతన సాంకేతికతతో వివిధ విభాగాల నుంచి సమాచారాన్ని సేకరిస్తుందని, స్పష్టమైన దశ్యమాధ్యమ డాక్యుమెంటేషన్‌తో బేస్ మ్యాప్‌లను రూపొందించవచ్చని, ఈ ఖచ్చితమైన మ్యాపింగ్‌తో భవనాలు, రోడ్లు, నీటి వనరులు, ఉద్యానవనాలు, మురుగు కాలువల వ్యవస్థలను కనుగొనడంలో, సమగ్ర ప్రణాళిక ద్వారా నిర్వహణ, అభివద్ధిని సులభతరం చేస్తుందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జమున, కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బాబయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏలతోపాటు, పాత బకాయిలన్నింటిని ప్రభుత్వం వెంటనే చెల్లించేందుకు ఉత్తర్వులు జారీ చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో గల ఎమ్మార్సీలో టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఎంఈవో పోతుగంటి నర్సయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాబయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యూటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తూ ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని తెలిపారు. పీఆర్‌సీని ప్రకటించాలని, సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత, డాక్టర్ వెంకటేశం, మధు, బలరాం నాయక్, ఉపేందర్, ప్రసాద్, సరస్వతి, శౌరీలు, మంజుల, భాస్కర్, రాజశేఖర్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-జఫర్‌గడ్



సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో సీపీఐ(ఎం)పార్టీ మండల కమిటీ సభ్యులు,గ్రామకార్యదర్శి వడ్లకొండ సుధాకర్ అన్నారు. సోమవారం మండలంలో తమ్మడపల్లి (జి) గ్రామంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగు సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పలు తీర్మానాలు చేసి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి.షబానా, గ్రామ నాయకులు వడ్లకొండ రాజు, వేల్పుల రవి, వేల్పుల పెద్ద రాములు, చిలువేరు మల్లేష్, నక్కయాకయ్య, పులిగిల్లనాగరాజు,యాకన్న, రాపర్తిరజిత, ఎండి.శంషోద్దీన్, అన్నెపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహాప్రదర్శనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు మండే మాదిగల గుండెచప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామంలో సీనియర్ నాయకులు బొడ్డు నవీన్‌మాదిగ ఆధ్వర్యంలోమాదిగ పల్లెలో డప్పు దండోరా వేశారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శి పాకాల కుమారస్వామి హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల అంజయ్య, అలవాల రాజు, అల్వాల అజయ్, అల్వాల అజయ్, బొడ్డు వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-లింగాలఘణపురం



ఉరివేసుకొని విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని నెల్లుట్లలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లుట్లకు చెందిన డీకొండ లక్ష్మణ్ (13) అనే తొమ్మిదవ తరగతి విద్యార్థి ఉదయం పాఠశాలకు వెళుతున్నట్లు తల్లిదండ్రులతో చెప్పి మధ్యాహ్నం వేళ ఇంటికి వచ్చి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు.

బీఆర్ఎస్ లింగంపల్లి గ్రామ శాఖ ఎన్నిక

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని లింగంపల్లి గ్రామంలో నూతన బీఆర్ఎస్ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా మద్దికుంట రాజిరెడ్డి ఉపాధ్యక్షులుగా జంగా నరేష్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మద్దికుంట రాజ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులు పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా చూస్తానన్నారు. ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా బాల్ రెడ్డి కోశాధికారి బాల కనకయ్య సభ్యులుగా మాజీ సర్పంచ్ కుందేన మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ భాస్కర్ లు ఉన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే. పల్లరాజేశ్వర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన అధ్యక్షున్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ మద్దికుంట రాధా, బీఆర్ఎస్ కార్యకర్తలు నవీన్ బాలరాజు, రాజు,అభిబ్ ముత్యం రెడ్డి, బిక్షపతి, పొన్నాల శ్రీశైలం, ఐలయ్య శ్రీనివాస్ బొడ్డు కిష్టయ్య మొద్దు కిష్టయ్య బొడ్డు, నవీన్, మహేష్,గిరికల యాదగిరి, గౌత సంతోష్, ఇమ్మడి సంతోష్, అన్నబోయిన శ్రీధర్, నర్సింలు,సత్య వర్ధన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ గురుకులాల్లో నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, గురుకులాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ గురుకులాల్లో 5వతరగతి ప్రవేశ పరీక్ష ప్రచారం కొరకు గోడపత్రిను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురుకులాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృ ష్టి పెడుతుందని తెలిపారు. నాలుగవ తరగతి చదువుకున్న విద్యార్థులు గురుకులాల్లో ఐదవ తరగతిలో చేరేందుకు ఫిబ్రవరి 1 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. గురుకుల పాఠశాలలను సద్వినియోగం చేసుకొని విద్యార్థిని, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించాలని, ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు తల్లిదండ్రులు కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, తొర్రూరు, రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ లు సందరాజా స్వరూప, విజయరత్నమాల, సరిత తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలను అందించడమే ధ్యేయం

- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ

అర్హులకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పేర్కొన్నారు. సోమవారం జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో కొనసాగుతున్న కొత్త ఆహారభద్రత కార్డుల సర్వే ప్రక్రియను కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు ? వృత్తి పరంగా ఏంచేస్తారు? మీసేవలో ఎప్పుడు దరఖాస్తు చేసుకున్నారు ? ఏమైనా వ్యవసాయ భూములు ఉన్నాయా ? సాగు చేస్తున్నారా ? వంటి తదితర వివరాలపై ఆరా తీశారు. అలాగే ఈ పథకాల సర్వే ప్రక్రియలో తప్పులకు అవకాశం ఇవ్వకుండా పూర్తిచేయాలని ఆదేశించారు.వార్డుసభలను పకడ్బందీగా నిర్వహించాలని, సభలకు అనువైన స్థలాన్ని గుర్తించి, బ్యానర్‌లు, మౌలిక సదుపాయాల వంటి తగిన ఏర్పాట్లు చేయాలని, అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదే విధంగా ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో ప్రదర్శించే లబ్ధిదారుల ముసాయిదా జాబితాపై ప్రజలతో మమేకమై చర్చించి, వారి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు.

ఈ పరిశీలనలో కలెక్టర్‌వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, మున్సి పల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- కేజీకేఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-జనగామ



రాష్ట్రం ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్యలు డిమాండ్ చేశారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద కల్లుగీత కార్మికులు తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు అందజేశారు. ఈసందర్భంగా కేజీకేఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్లు గీతవృత్తిపై సుమారు రూ.5 లక్షల కుటుంబాలు, జనగామ జిల్లాలో 28వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నామన్నారు. వృత్తిలో విపరీతమైన ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ బ్రతుకుతెరువు కోసం ధైర్యం చేసి వృత్తిని కొనసాగిస్తున్నామని తెలిపారు. 2024 వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణకవచం పేరుతో సేఫ్టీకిట్టును ప్రభుత్వం ఇస్తుంది అందుకు ధన్యవాదాలు కానీ ఇవి చాలా పరిమితంగా ఇస్తున్నారని జనగామ జిల్లాలో 10,500 మంది సభ్యత్వం ఉంటే కేవలం 600 మందికి మాత్రమే ఇచ్చారన్నారు. ఏడాదికాలంలో చనిపోయిన వారి కుటుంబాలకు, వికలాంగులైన వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా రూ.7 కోట్ల 90 లక్షలు ఇప్పటివరకు బాధితులకు అందలేదని ఎన్నికల ప్రణాళికలో నెల రోజుల లోపు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని, రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పెంచుతామని మర్చిపోయారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న పేరు నామకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కనకటి రాజయ్య, కమ్మగాని నాగన్న, జిల్లా కమిటీ సభ్యులు జనగోని శ్రీనివాస్, వడ్లకొండ వెంకటేష్, బసవగాని మహేందర్, బండి కొండయ్య,కుర్రరాజు, ఘనగోని రమేష్, మాచర్ల ప్రవీణ్, బండపల్లి శంకరయ్య, ఉప్పునుంతల అయోధ్య, బుర్ర ఆంజనేయులు, బైర గోని వెంకటయ్య, బైరగోని బలరాములు, టిసిఎస్ అధ్యక్షులు వడ్లకొండ యాదగిరి, మాచర్ల శ్రీనివాస్, నాయకులు కార్మికులు ఉప్పునుంతల వీరస్వామి, ఉప్పునుంతల విష్ణు, ఉమ్మగొని సోమయ్య, దాసగాని అంజయ్య, నామాల శోభ, వి.లలిత, మౌనిక, ఉసిగంపల యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మోసపోయి గోసపడుతున్న ప్రజలు ప్రశ్నించాలి : ఎమ్మెల్యే పల్లా

నవతెలంగాణ-జనగామ



ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అబద్ధంమాటలకు ప్రజలు మోసపోయి గోసపడుతున్నారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం జనగామ బీఆర్ఎస్ కార్యాలయంలో బచ్చన్నపేట, జనగామ మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పల్లారాజేశ్వర్‌రెడ్డిహాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీలేదన్నారు. కాంగ్రెస్ సర్కారుకు ప్రజల నుంచి గుణపాఠం తప్పదన్నారు. స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ విజయానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు ఏ భయం లేకుండా ప్రశ్నించండి, మోసాలపై ప్రజల్లో చర్చపెట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గతంలో ఎలా చేశాం ? ఇప్పుడెలా ఉందో..? వివరంగా ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో మళ్లీ వేరే రాష్ట్రాలకు బతకపోయే పరిస్థితి రానున్నదని చెప్పారు. ఎవరూ ఆగంకావద్దని, ఆగం చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టండి, పార్టీతో పాటు ప్రజల్లో పేరుంటేనే ఎన్నికల్లో గెలవగలుతామన్నారు.పార్టీని బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కలిసికట్టుగా పనిచేసి స్థానికసంస్థల్లో అభ్యర్థులను గెలిపించుకుందామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికి రేషన్ కార్డులు ఇస్తామని నమ్మించివాగ్దానం చేసి మోసం చేస్తున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా పథకాలు అమలు చేయాలని డిమాం డ్ చేశారు. ఇవ్వకపోతే మెడలు వంచి ఇప్పిస్తామని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పి.జమున, మాజీ చైర్మన్ ప్రేమలతారెడ్డి, బి.సిద్ధిలింగం, మాజీఎంపీపీ మేకల కలింగరాజులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం మండలంలోని గ్రామంలో 1కోటి 75లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన అలాగే 20లక్షల రూపాయలతో గౌడ సం ఘం కమ్యూనిటీ హాల్ భవనాన్ని కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి గారితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపెండ్యాల గ్రామం రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం అని అన్నారు. రాజకీయాలక తీతంగా అందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఐక్యతతో అభివద్ధి సాధ్యమని తెలిపారు. పెద్దపెండ్యాల గ్రామానికి 15ఏళ్ల క్రితం నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేసిన బీటిరోడ్డే నేటికి ఉన్నాయని గత ప్రభుత్వం, పాలకులు గ్రామాల అభివద్ధిని పట్టించుకోలేదన్నారు. నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన మీ అందరి ఋణం తీర్చుకునే విధంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు నా దృష్టికి తీసుకువచ్చిన ప్రతీ పనిని పూర్తి చేస్తానని అందరి సహాయ సహకారాలు అవసరమని కోరారు.

ఇప్పటికే పెద్దపెండ్యాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు, త్వరలోనే మంజూరు వస్తుందని అన్నారు. జనవరి 26నుండి సంక్షేమ పథకాల జాతర మొదలవనుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించనున్నట్లు వెల్లడించారు. గత 10ఏళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదు, ఒక్క ఇల్లు ఇవ్వలేదని ఆరోపించారు.అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల చొరవతో పాలకుర్తి బస్టాండ్‌కు పూర్వవైభవం

నవతెలంగాణ-పాలకుర్తి





మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ప్రమాదాలను నివారించడంతో పాటు రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయకుండా నివారించేందుకు, బస్సులు బస్టాండుకు వెళ్లాలని లక్ష్యంతో గత రెండు రోజులుగా పోలీసులు చేస్తున్న కృషి ఫలిస్తుంది. సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్‌లు ఆదేశాల మేరకు ఎస్సై లింగారెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి ప్రత్యేక దష్టి పెట్టారు. హనుమకొండ, జనగామ, తొర్రూర్, వరంగల్ ప్రాంతాల నుండి వచ్చే బస్సులన్నీ బస్టాండుకు వెళ్లాలని ఆదేశించడంతో ఆర్టీసీ బస్సులను చౌరస్తాలో నిల్పకుండా నేరుగా బస్టాండుకు వెళ్లడంతో పాలకుర్తి బస్టాండు ప్రయాణికులతో సందడిగా మారింది. ఆటోలను సైతం చౌరస్తాలో పార్కింగ్ చేయకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఎస్సై లింగారెడ్డి బస్టాండు ఆవరణలో డోజర్‌తో శుభ్రం చేయించి స్వచ్ఛత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బస్టాండుకు వచ్చే ప్రయాణికులందరికీ సౌకర్యాలు కల్పిస్తామని ఎస్సై లింగారెడ్డి తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించేందుకు వాహనదారులు, ప్రయాణికులు పోలీసులకు సహకరించాలని సూచించారు.

గత 20 సంవత్సరాలుగా ప్రయాణికులు లేక, ఆర్టీసీ బస్సులు రాక బస్టాండు వెలవెల పోయిందని, పోలీసుల కృషితో ప్రయాణికులతో బస్టాండు కలకళ లాడుతుందని తెలిపారు.

అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

నేటి నుండి జరిగే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు తో పాటు సంక్షేమ పథకాలను అందించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టి పేదల నుండి దరఖాస్తులు స్వీకరించిందని తెలిపారు. పేదలకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు నిరంతర ప్రక్రియ చేపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించేందుకే గ్రామ స్థాయిలో గ్రామసభలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల జాబితాలో తమపేరు లేదని ఆందోళన చెందవద్దన్నారు. ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను గ్రామ సభల్లో తెలియపరచాలని, దరఖాస్తులను అందజేయాలని సూచించారు.గ్రామసభలకు హాజరుకావాలని గ్రామసభల వివరాలను స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న, తహసిల్దార్ పి.శ్రీనివాస్ ఎమ్మెల్యేకు వివరించారు.

నేటి నుండి గ్రామసభలు : ఎంపీడీవో

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించామని, అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు నేటి నుండి గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నామని ఎంపీడీవో రాములు తెలిపారు. సోమవారం రాములు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే గ్రామ సభల్లో భాగంగా ఈనెల 21 మంగళవారం నేడు మండలంలోని కొండాపురం, తీగారం లక్ష్మీనారాయణపురం అయ్యంగారిపల్లి, పెద్దతండా బి.తొర్రూరు, బిక్యనాయక్ పెద్దతండా, నారబోయినగూడెం, మైలారం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామసభల్లో రేషన్‌కార్డులురాని లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇదిప్రక్రియ నిరంతర ప్రక్రియ అని తెలిపారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన



నవతెలంగాణ-పాలకుర్తి

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై 2024 డిసెంబర్ 21న మతోన్మాద మూకలు దాడి చేయడానికి నిరసిస్తూ సోమవారం భోజన విరామం తరువాత ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రధానోపాధ్యా యుడిపై దాడికి పాల్పడిన మూకలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండల కేంద్రం సర్పంచ్‌గా సేవలందించిన మాజీ సర్పంచ్ గల్లగట్ట యాదయ్య సేవలు మరువలేవని అని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నెల మాసికంగా సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని కుటుంబసభ్యులచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషిచేసిన మహానియులు ఆయన చేసిన సేవలు మరువలేవని కొనియాడారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేమిడి యాదగిరి, వీరయ్య, లక్ష్మినారాయణ, ఎడ్ల రాజు ,వెంకటేష్, రవి, జానీ మియా, అనిల్, చంద్రయ్య, కుటుంబ సభ్యులు భార్య పెంటమ్మ కొడుకు మహేందర్, శ్రీవారి, దశరథ, కోడంల్లా రేణుక, శిల్ప, నవనీత, బంధవు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

నవతెలంగాణ-బచ్చన్నపేట

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే చేసి చూపిందని గంగారం మాజీ సర్పంచ్ , కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పిట్టల నర్సింహులు అన్నారు.

ప్రభుత్వ పథకాలపై అపోహాలు వద్దు

నవతెలంగాణ-బచ్చన్నపేట

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ల విషయంలో ఎవరూ అపోహపడవద్దని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా అందించి తీరుతుందని కాంగ్రెస్ పార్టీ బండనాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీధర్ రెడ్డి అన్నారు.

రేషన్‌కార్డుల సర్వే పరిశీలన

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో కొత్త రేషన్ కార్డులు వెరిఫికేషన్ భాగంగా సోమవారం ఇంటింటా తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లింగాల గణపురం ఎంపీఓ రఘురామకృష్ణ, ఎస్సై శ్రావణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దామెర నాగరాజు, లింగాల గణపురం ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింగ రమేష్, మారబోయిన ఉప్పలయ్య, మిడతపల్లి పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.





అస్తవ్యస్తంగా స్థానిక సంస్థల పాలన..?

- పరిపాలనకు నిధులు కేటాయించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, అలువాల వీరయ్య

నవతెలంగాణ -మరిపెడ

స్థానిక సంస్థలకు నిధులు లేక పంచాయతీల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, పాలన ముందుకు సాగటానికి తక్షణమే గ్రామపంచయతీకే నిధులు కేటాయించి బలోపేతం చేయాలని స్థానిక సంస్థల వారికి రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో వీరయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు ఇవ్వవలసిన నిధులు ఇవ్వకపోవడంతో సైడ్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి దోమలు స్వైరవిహారం చేసి ప్రజలకు డయేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా లాంటి జబ్బులు సోకుతున్నాయని ఆరోపించారు. స్థానిక సంస్థలు అభివృద్ధి లేక వెనక పడుతున్నాయని ప్రభుత్వంపై మండిపడ్డారు. తక్షణమే నిధులు కేటాయించి బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బాణాల రాజన్న, పాల్వాయి రామన్న, గ్రామ నాయకులు చేనబోయిన వెంకన్న, పగిండ్ల వీరేంకులు, అలువాల నరేష్, అలువాల వెంకన్న, సోమనబోయిన రాంబాబు, అల్లి శ్రీనివాసు, వెంకన్న, మల్లయ్య, కేతమ్మ, ఉప్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆడిటోరియం నిర్మాణానికి ఎమ్మెల్యే స్థల పరిశీలన



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రురు పట్టణ కేంద్రంలో ఆడిటోరియం నిర్మాణం కోసం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీరెడ్డి సోమవారం సాయంత్రం భూమిని పరిశీలించారు. ఈసం దర్భంగా ఆమె మాట్లాడుతూ ఈఆడి టోరియం నిర్మాణం టీయూ ఎఫ్ఐడీసీ నిధుల నుండి రూ.5.25 కోట్ల నిధులు మంజూరి అయినట్లు తెలిపారు. అనుకూలమైన స్థలం కోసం పరిశీలన చేస్తున్నామన్నారు. స్థలం లభించగానే నిర్మాణం ప్రారం భిస్తామన్నారు. దీంతో ఈప్రాంత క్రీడాకారుల చిరకాల వాంఛ నెరవే రనుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రామ సభలు

- తహసీల్దార్ డి.సైదులు



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరి 21 నుండి 24 వరకు మండలంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ డి.సైదులు తెలిపారు. సోమవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ గ్రామ సభలో 4 అంశాలపై ప్రజలతో చర్చించి గ్రామసభ ఆమోదం పొందాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం కాలంగా ఎదురుచూస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేయటానికి లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని, ఈసభలను వినియోగించుకోవడానికి ప్రజలు స్వచ్ఛంధంగా గ్రామసభలో పాల్గొని మీఅభిప్రాయాలను తెలుపాలన్నారు.

గుర్రప్పతండాలో విషాదం..

ఎడ్ల బండి చక్రాల కింద పడి బాలుడు

చికిత్స పొందుతూ మృతి



నవతెలంగాణ -మరిపెడ

ఆగి ఉన్న ఎడ్ల బండి ఎక్కబోయి అదే బండి చక్రాల కింద పడ్డ బాలుడు. ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని గుర్రప్పతండాలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గుర్రప్పతండాకు చెందిన బానోతు లచ్యా-సునీత దంపతుల కుమారుడు బానోతు ప్రణయ్‌తేజ్(4) బాలుడు ఆదివారం కావడంతో తండాలోని పలు వీధులలో ఆడుకుంటున్నాడు. ఈక్రమంలో ఇదేతండా ఇంటి పక్కకు చెందిన హకావత్ సిరి ఎడ్ల బండి వ్యవసాయ క్షేత్రానికి వెలుతు బాలుడు ఆడుకుంటున్న వీధి వద్దకు వచ్చి ఆగింది. తెలిసిన వారు కావడంతో బాలుడు చక్రం మీదుగా ఎండ్ల బండి ఎక్కడానికి ప్రయత్నించాడు. బండి ఒక్కసారిగా ముందుకు కదలడంతో బాలుడు చక్రం కింద పడ్డాడు. బాలుడి ముందు భాగం మీద నుంచి బండి చక్రం వెళ్లింది. గాయపడ్డ బాలుడిని చికిత్స నిమిత్తం హుటాహుటిన ఖమ్మంలోని ఓప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. కంటికి రెప్పల కాపాడుకుంటున్న ఒక్కాగానొక్క కొడుకు మీతి చెందడంతో తల్లిదండ్రుల గుండెలగిసేలా విలపించారు. బాలుడు ప్రణయ్ తేజ్ మరిపెడ (బంగ్లా)లోని రత్న స్కూల్‌లో నర్సరీ అభ్యసిస్తుండగా ఓసోదిరి ఉంది. మరిపెడ ఎఎస్సై మంగ్యానాయక్ సిబ్బందితో సంఘటనా స్థలికి చేరుకొని పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం బాలుడి మృత దేహాన్ని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎఎస్సై తెలిపారు.

పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలి

తెలంగాణ గిరిజన సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీంలో అడ్మిషన్ పొందిన విద్యార్థిని, విద్యార్థులందరికీ వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని తెలంగాణ జరిగిన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో డీడీకి మెమోరాండం అందజేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ పెండింగ్ నిధులను విడుదల చేసి అడ్మిషన్ పొందిన విద్యార్థిని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడల జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్ననాయక్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



దుండగులను కఠినంగా శిక్షించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.యాకూబ్



నవతెలంగాణ-కురవి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు కె.రాములుపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, పాఠశాలల్లో అరాచక శక్తుల జోక్యం పట్ల కఠినంగా వ్యవహరించి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.యాకూబ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తాటియతండా, గుండ్రాతిమడుగు, నారాయణపురం, సుధనపల్లి, తట్టుపల్లి, వివిధ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు చేశారు. ఈకార్యక్రమంలో వెంకటేష్, పద్మ మంజుల, వెంకన్న, ప్రదీప్, ప్రగతి, అంజద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

- గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి
- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం
- పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామ సభలను ఈనెల 21 నుంచి 24 వరకు ఖచ్చితమైన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరమే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారిలతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళు)పై, ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యుల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీలు, మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్‌లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, గ్రామ సభలను ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించాలని, గ్రామసభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈసమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిపిఓ హరిప్రసాద్, డీఎస్‌వో ప్రేమ్ కుమార్, ఇతర జిల్లా ప్రత్యేక అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

- మున్సిపాలిటీ వార్డులలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మునిసిపాలిటీ కేంద్రంలోని పలు వార్డులు , ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలోని అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, పారిశుద్ధ్యం పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మరిపెడ మునిసిపల్ కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీ చేసి పర్యటించారు. మునిసిపల్ కేంద్రంలో వివిధ వార్డులలో చేపట్టే వివిధ సివిల్ పనులకు సంబందించి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, మోడల్ మార్కెట్‌ను రూ.లక్షలు ఖర్చుపెట్టి నిర్మించినా నిరుపయోగంగా ఉండడంపై ఆయన అధికారులపై మండిపడ్డారు. కూరగాయల మార్కెట్ రోడ్లపై కాకుండా మోడల్ మార్కెట్ ఆవరణంలోని వ్యాపారాలు కొనసాగే విధంగా మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఈమున్సిపల్ శాఖలో అన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలోని కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి పనులను త్వరగా నాణ్యతతో పూర్తి చేయాలని, కూరగాయల మార్కెట్ ఇందులోనే కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పలువురు ఉద్యోగులను ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ డి.సైదులు, మున్సిపల్ కమిషనర్ కె.నరేష్‌రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ శాఖ సిబ్బంది ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న యువత..

- అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్న ఆశావహులు



నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం సిద్ధమవుతుంది. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశించింది. సమగ్ర సర్వే నివేదిక రాగానే దాని ఆధారంగా ఓటర్ల జాబితాను కూడా రూపొందించి రిజర్వేషన్ల ప్రకటనకు సిద్ధం కావాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు వచ్చాయని తెలుస్తోంది. దీంతో బీసీ గణన పూర్తయ్యాకే ఎన్నికలు నిర్వహిస్తారన్న కోణంలో ఆలోచించి. పోటీలో ఉన్న ఆశావహుల్లో కదలిక తీసుకువచ్చింది. దీంతో పల్లెల్లో రాజకీయం వేడెక్కింది. ఎన్నికల సందడి షురూ అయ్యింది. పోటీకి సై అంటున్న ఆశావహుల్లో సర్కార్ నిర్ణయం ఆనందం కలిగిస్తుండగా పోటీ చేయాలనుకునే నేతలు తమ మద్దతుదారులతో సమాలోచనలు ప్రారంభించారు.

- స్థానిక సంస్థల ఎన్నికలపై ఆసక్తి కనబరుస్తున్న యువత..

సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయి సంవత్సరం కావస్తుండగా ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీ కాలం కూడా ఆరు నెలల క్రితం ముగిసిన విషయం తెలిసిందే. అయితే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టుండడంతో ఆశావహులు ప్రజలను ఇప్పటి నుంచే మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. గతంలో ఉన్న రిజర్వేషన్ మారితే ఎవరు పోటీ చేయాలని ? మారకపోతే ఎవరు బరిలో ఉంటారు.? అనే విషయాలపై గ్రామాల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఈసారి ఎన్నికల్లో పోటీ చాలా రసవత్తరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన తాజా, మాజీలు, కొత్త వ్యక్తులు సర్పంచ్, ఎంపీటీసీల కొరకు పోటీ చేసేందుకు నిమగ్నమై ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు యువకులు అధిక సంఖ్యలో ఆసక్తి కనబరుస్తున్నారు. ఒక్కొక్క పార్టీ నుండి ముగ్గురు లేదా నలుగురు పోటీ చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ఎన్నికల్లో అయ్యే ఖర్చును సైతం ఇప్పటికే సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో అధికార పార్టీకి చెందిన ఆశావహులు ఎంత ఖర్చుకైనా వెనకడుగు వేసేది లేదని చెబుతున్నారు. గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలతో పాటు ఆరు గ్యారంటీల పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. మరోపక్క బీఆర్ఎస్ సైతం ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని పంచాయతీల్లో గెలవాలని ప్రయత్నిస్తోంది.

- పెరగనున్న బీసీ రిజర్వేషన్లు..

స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను పెంచడం కోసం సమగ్ర సర్వే చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో బీసీ రిజర్వేషన్లు పెరిగే అవకాశాలున్నాయి.. ఇక కులాల వారీగా తమకు అధికంగా ఓట్లు ఉన్నందున తమకే అవకాశం ఇవ్వాలని కొందరు, పార్టీలో ఏండ్లుగా ఎంతో కష్టపడి పనిచేసి ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేశామని మరి కొందరు ఆయా నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేల వద్ద ఆశావహులు చెబుతూ బరిలో ఉండేందుకు ప్రయత్నాలు చేస్తుండడం గమనార్హం.

- సమగ్ర సర్వే ఆధారంగా ఓటర్ల జాబితా..

రాష్ట్రంలో ఇటీవల సమగ్ర సర్వే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఓటరు జాబితాను తయారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేసినట్లుగా తెలుస్తోంది. ఇదే జరిగితే ఇప్పుడున్న రిజర్వేషన్లు మారే అవకాశాలు ఉన్నాయి. ఈ నెలాఖరులోగా గ్రామ, వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియ సైతం ఆలోపు చేపట్టాలని సూచించారు. ఓటర్ల జాబితా ఆధారంగా గ్రామాల్లో ఓటరు జాబితాలను ప్రకటించి వార్డుల వారీగా సిద్ధం చేయనున్నారు. పంచాయతీ ఓటర్లు 650 లోపు ఉన్నట్లయితే ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయనున్నారు. 200 మందికి రెండు, 400 మందికి మూడు, 400 - 650 మందికి నాలుగు, 650కి మించితే మరో అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లుగా తెలుస్తోంది. కాగా గతంతో పోల్చితే వార్డు స్థానాల సంఖ్య సైతం పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువత స్థానిక సంస్థల్లో పోటీ చేయాలి

తూణం శ్రావణ్, యువజన కాంగ్రెస్ నాయకులు



గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గ్రామాలు, పట్టణాలు, వార్డులను అభివృద్ధి చేసుకో వచ్చని యువజన కాంగ్రెస్ నాయ కులు తూణం శ్రావణ్ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అత్యధిక అవకాశాలకు కృషి చేస్తామని అందుకు అనుగుణంగా గ్రామాల్లో, పట్టణాల్లో యువత ముందుకు వచ్చి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రజా ప్రతినిధులుగా కావడానికి ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

21న ఆశా వర్కర్ల పాదయాత్ర

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 21న కురవి మండల కేంద్రం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఆశా వర్కర్లు పాదయాత్ర నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. పాదయాత్ర కోసం సోమవారం డీఎంహెచ్‌వో మురళీధర్‌కి ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని ఆశా లీడర్లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పారితోషకం కాకుండా పిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక రూపాల్లో దశల వారి పోరాటాలు చేశామని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలతో వెట్టి చాకిరి చేయిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాల న్యాయమైన డిమాండ్ల సాధనకై మంగళవారం కురవి నుండి జరుగుతున్న పాదయాత్రలో జిల్లాలోని ఆశాలందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా నాయకులు కొప్పెర సుజిత, కాళేశ్వరి, నిర్మల, హేమలత, సీఐటీయూ జిల్లా నాయకులు పోతుగంటి మల్లయ్య, తోట శ్రీనివాస్, వల్లాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహాలు కేటాయించాలి

- ఆర్‌డీవోకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్

కులాంతర, మతాంతర వివాహం చేసుకున్న అర్హులైన దంపతులకు ఇందిరమ్మ ఇంటి గృహాలు కేటాయించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి డిమాండ్ చేశారు. సోమవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, కుల, మతాంతర వివాహితుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఆర్‌డీవో కె.కృష్ణవేణికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కులాంతర, మతాంతర వివాహం చేసుకున్న అర్హులైన దంపతులకు ఇందిరమ్మ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు. గ్రామ సభలలో మున్సిపల్ వార్డు సమావేశాలలో ప్రత్యేకంగా అధికారుల ద్వారా గుర్తించి వీరి అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా పాలనలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తు చేసుకున్న వారి పట్ల పారదర్శకంగా అవకాశం కల్పించి వీరి సామాజిక ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు రాగం రాంబాబు, చీపిరి యాకయ్య పేరం సుభాష్, భార్గవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





నాలుగవ మహా సభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అశోక్

నవతెలంగాణ-తొర్రూరు

జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరుగు సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. సోమవారం సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) నాలుగో రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం బొల్లం అశోక్ మాట్లాడుతూ దేశంలో బిజెపి రాజకీయ స్వార్థం, అధికార దాహం కోసం దేశ ప్రజలను ముఖ్యంగా యువతను మతం మత్తులో ముంచుతూ అధికారం చేపడుతుందని, ప్రజలను గత 11 సంవత్సరాలుగా దేశంలో స్వార్థ రాజకీయాలకు బలి చేస్తుందన్నారు. దీనివల్ల ప్రజలకు ఎలాంటి లాభం లేకుండా పోతుందని దేశంలో ఇల్లు లేకుండా కనీసం పూట గడవని పరిస్థితిలో ప్రజలు జీవిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిని పట్టించుకోకుండా ప్రధానమంత్రి కేవలం అధికారం కోసమే తహతహలాడుతున్నారని దీనికి ఉదాహరణగా బిజెపి మతోన్మాద మణిపూర్ ఘటన చెప్పుకోవచ్చని చెప్పారు. ఇటువంటి వాటిని మనం తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నా రు. రాబోయే కాలంలో బిజెపి మతోన్మాద రాజకీయానికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర మహాసభలలో చర్చించుకుని ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి యాకూబ్, మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, డొనక దుర్గయ్య, బోర స్వామి, వెంకటరెడ్డి, నాగరాజు వెంకన్న. శ్రీను, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

మహా సభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-మరిపెడ

సీపీఐ(ఎం) పార్టీ మహా సభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు. సోమవారం సీపీ ఐ(ఎం) రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర మహాసభలలో చర్చించుకుని ప్రజా శ్రేయస్సు కోసం పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు బాణాల రాజన్న, కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, మాల్సూర్, కాట్రాజ్, వీరబాబు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పార్టీ సభ్యురాలు ఉపేంద్ర అనారోగ్యంతో మృతి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో 30వార్డులోని హనుమంత రావు నగర్ కాలనీలో సీపీఐ(ఎం) పార్టీ సభ్యురాలు ఇరుగు ఉపేంద్ర అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం 10 గంటల సమయంలో మృతి చెందినట్లు సీపీఐ(ఎం) జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి తెలిపారు. ఈసందర్భంగా సమ్మెట రాజమౌళి, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, సీపీఐ(ఎం) పార్టీ వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు, సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ సభ్యురాలు మాజీ వార్డు కౌన్సిలర్ చాగంటి భాగ్యమ్మ, సీపీఐ(ఎం) పార్టీ 30వ వార్డ్ ఇన్‌ఛార్జ్ చీపిరి యాకయ్యలు పాల్గొని ఇరుగు ఉపేంద్ర పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. వారి యొక్క కుటుంబసభ్యులకి ప్రగాడ సానుభూతి, సంతా పాన్ని వ్యక్తపరిచారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీతో ఉపేంద్రకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ వన్ టౌన్ కమిటీ సభ్యులు వీరనేని సుధాకర్, శాఖ సభ్యులు వేమూరి సర్వయ్య, తప్పెట్ల ఉపేందర్, తప్పెట్ల యాకయ్య, బోడ శంకర్, ఈదునూరి రమేష్, బాధావత్ సునీత, తప్పెట్ల యుగేంధర్, కత్తుల శ్రీనివాస్, మిడతపల్లి మల్లేష్, శాగంటి వీరన్న, తవటం రాము, గుర్రాల చింటూ, కత్తుల నరేష్, మాదాసు మణి, జినుక సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బోగస్ ఓట్లను వెంటనే తొలగించాలి

ఎఎస్‌వోకు వినతి

నవతెలంగాణ-గూడూరు

నూతనంగా నమోదవుతున్న బోగస్ ఓట్లను వెంటనే తొలగించాలని టిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో ఏఎస్‌వో సుమలతకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీదురు వెంకన్న, మండల మాజీ కో- ఆప్షన్ సభ్యులు ఎండి. రహీంపాషా, సీనియర్ నాయకులు సంపంగి రాములు, సొసైటీ డైరెక్టర్ ఎడ్ల రమేష్, మండల ప్రచార కార్యదర్శి భూక్య సురేష్‌నాయక్, మండల నాయకులు మాలోతు రాజారాం, బత్తుల యాదగిరి, దోమ వెంకన్న, వాంకుడోతు వెంకన్నలు పాల్గొన్నారు.



విద్యార్థులకు కోడిగుడ్లు అందించలేం

మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

రూ.3 నష్టంతో మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్లు విద్యార్థులకు అందించలేమని మధ్యాహ్న భోజన కార్మికులు అన్నారు. సోమవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మండల విద్యాధికారికి వినతిపత్రం అందించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ కార్మికులు పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచకుండా విద్యార్థులకు రెండు కూరలు మూడు కోడిగుడ్లు ఎలా అందిస్తారన్నారు. కోడి గుడ్ల ధరలు కొండెక్కి కూర్చున్న సమయంలో రూ.3నష్టంతో ఎలా అందించాలన్నారు. కోడిగుడ్లు పూర్తిగా ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. లేదంటే కోడిగుడ్లు నేటి నుండి పాఠశాలలో అందించ లేమని స్పష్టం చేసారు. సామల రమ,పి సరోజన, ఆడెపు లక్ష్మి, గోపిదాసు నిర్మల, స్వరూప,ఉమ, సమ్మక్క, స్వరూప, భారతమ్మ, మల్లక్క, మునెమ్మ, కొమురమ్మ, కుమారి, సేరి సమ్మక్క స్వప్న,కాయితాల కుమారి తదితరులు పాల్గొన్నారు.



'సమస్యలు పరిష్కరించాలని వినతి'

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ములుగు ఎంఈఓ సామల శ్రీనివాస్‌కు మధ్యాహ్న భోజన కార్మికుల తమ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజనం పథకం ధరలు పెంచాలని అన్నారు. ప్రభుత్వమే నేరుగా మధ్యాహ్న భోజన కార్మికులకు సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్డుతో వంట చేయలేమని కోడిగుడ్డు ధరను భరించలేమని అన్నారు. కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు రూ.10వేల వేతనం చెల్లించాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఏఐటీయూసీ ములుగు మండల కార్యదర్శి బోడ రమేష్ డిమాండ్ చేశారు. సరూప, పద్మ రాజమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.



మతతత్వ శక్తుల ప్రమేయాన్ని అడ్డుకోవాలి

ఉపాధ్యాయ సంఘాల నాయకులు

నవతెలంగాణ - ములుగు

తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములుపై మతతత్వ శక్తులు దాడి చేయడం సరికాదని, వారి ప్రమేయాన్ని అడ్డుకోవాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు వేం యాకూబ్‌రెడ్డి(పీఆర్టీయూ), దిలీప్ వి (టిపిటిఎఫ్) అన్నారు. ప్రధానోపాధ్యాయులు రాములు పై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం మల్లంపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయ సంఘాల నాయకులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి వారు మాట్లాడారు. తుక్కుగూడలో జరిగిన సంఘటనలో కావాలనే దళితుడైన రాములుపై దాడి చేశారని తెలిపారు. ఇప్పటికీ కూడా దాడికి కారకులైన వారిని అరెస్టు చేయకపోవడం సరికాదన్నారు. కారకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి న్యాయ విచారణ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పమిడయ్య, పూర్ణచందర్, శారద, జ్యోతి, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి

ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్

నవతెలంగాణ- ములుగు

అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఖమ్మం, నల్లగొండ, వరంగల్ నియోజకవర్గ జాక్టో ఉపాధ్యాయ సంఘాల ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గతంలో శాసన మండలి సభ్యునిగా పనిచేసిన కాలంలో అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించగలిగానని అన్నారు. ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయస్సు 61 సంవత్సరాలకు పెంపు, మొదటి తెలంగాణ పిఆర్సిలో 30 శాతం ఫిట్మెంట్ సాధన, సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ సాధించడం, కేజీబీవీ ఉపాధ్యాయినిలకు 180 రోజుల మెటర్నిటీ సెలవు సౌకర్యం వంటివి సాధించి పెట్టగలిగానని తెలిపారు. రాబోయే రోజుల్లో 317 జీవో వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలను మంజూరు, కేజీబీవీ సిబ్బంది, సమగ్ర శిక్ష సిబ్బంది,గిరిజన ఆశ్రమ పాఠశాల సిఆర్టీలకు మినిమం టైం స్కేల్ వర్తింప చేసేవిదంగా పోరాడి సాధిస్తానని అన్నారు. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను మొదటి ప్రాధాన్యత ఓటు తో గెలిపించాలని కోరారు. ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్, జిల్లా ఆర్థిక కార్యదర్శి పోరిక శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం క్రిష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మూడ్ కసన్ సింగ్, ములుగు మండల అధ్యక్షులు హమీద్, గోవిందరావుపేట, తాడ్వాయి,, బాధ్యులు బానోత్ విజయ్ కందిక రాజు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు...

టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ అహ్మద్

నవతెలంగాణ- ములుగు

జిల్లాలోని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు ప్రెస్ అకాడమీ చైర్మన్ హామీ ఇచ్చారని, జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ అహ్మద్ అన్నారు. హైదరాబాద్ లోని టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ కార్యాలయంలో రాష్ట్రంలోని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం సోమవారం నిర్వహించారు. ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి షఫీ అహ్మద్, వాసు జర్నలిస్టుల సమస్యలు, వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ములుగు జిల్లా సమస్యలను అధ్యక్షులు షఫీ అహ్మద్ రాష్ట్ర కమిటీకి వివరించారు. జిల్లాలోని తొమ్మిది మండలాల పరిధిలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు, సంఘం తరపున చేసిన కార్యక్రమాలను వివరించామన్నారు. జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణం కొరకు స్థలం సూచించి మంత్రి సీతక్కచే నిధులు మంజూరు చేసి భవన నిర్మాణానికి సహకరించాలని కోరారు. జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం జిల్లాలో సభ్యత్వం తీసుకున్న సభ్యుల నుండి 159 అర్జీలు తీసుకుని రాష్ట్ర యూనియన్‌కు అందజేశామన్నారు. వాటిని పరిశీలించి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇప్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర కమిటీ నాయకులు వినతులను పరిశీలించి స్థానిక మంత్రి సీతక్క తో మాట్లాడి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి ఇళ్ళ స్థలాల పంపిణీకి కృషి చేస్తామని హామీనిచ్చినట్లు చెప్పారు.

పెండింగ్ వేతనాలు చెల్లింపుపై మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కారోబార్లు, సిబ్బంది అందరికీ ఆరు నెలల పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించి, నెలనెలా గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించుటకు నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యాలయం సిబ్బంది అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం రాష్ట్ర కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ కారోబార్ అండ్ సిబ్బంది మంత్రి సితక్కను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

విధిగా హెల్మెట్, సీట్‌బెల్టు ధరించాలి

మంత్రి ధనసరి అనసూయ సీతక్క

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా

హెల్మెట్లు పంపిణీ

నవతెలంగాణ - ములుగు

ప్రమాదాల బారిన పడకుండా, ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రం లోని రవాణా శాఖ కార్యాలయంలో హెల్మెట్ ధరించడం ఆవశ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కార్యక్రమం చేపట్టారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌తో కలసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సదర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారి కుటుంబాలకు తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు దుర్ఘటనల్లో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని అన్నారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల



వినియోగంపై అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సదర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న పలువురు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌లు అందజేశారు. రవాణాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో నెలరోజులపాటు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, డీఎస్పి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు అప్పగించాలి

బీఆర్ఎస్‌నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు/తాడ్వాయి



కాటాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు వెంటనే ఇంటి స్థలాలను కేటాయించాలని మాజీ జడ్పీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. ఈ సమస్య పై కాటాపురం గ్రామానికి చెందిన ఇండ్ల లబ్ధిదారులతో కలిసి ఆమె ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాడ్వాయి మండలం లోని కాటాపురం గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు 2023లో ఇళ్ల స్థలాలను అప్పటి ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు.సర్వే నంబర్ 147లో 108మంది నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 75 గజాల చొప్పున ఇంటి స్థలాలను మంజూరు చేశారన్నారు. ఇంటి స్థలాలను అర్హులైన లబ్ధిదారులకు అప్పగించే సమయంలో ఎన్నికలు రావడంతో ఇళ్ల స్థలాలను వారికి అప్పగించడంలో జాప్యం జరిగిందన్నారు. ఇప్పటికి మండల రెవెన్యూ అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో నేటికీ లబ్ధిదారులు ఇళ్ల స్థలాలను అందుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల స్థలాలను అప్పగించాలని కోరారు. ఈ విషయమై స్పందించిన కలెక్టర్ 15 రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు పులి నర్సయ్య, పుల్లూరి గౌరమ్మ, మాజీ ఎంపీటీసీ దానక నర్సింగరావు, పీఏసీఎస్ చైర్మన్ ఇందారపు లాలయ్య, సయ్యద్ హుస్సేన్, సాయిరి లక్ష్మీనర్సయ్య, లంజపెల్లి రాంబాబు, రమ పాల్గొన్నారు.



గౌడ సంఘం నూతన జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్‌కు మంత్రి సన్మానం

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎంపికైన తోటకూరి శ్రీకాంత్ గౌడ్‌ను మంత్రి సీతక్క సోమవారం శాలువాతో సత్కరించారు. ములుగులోని మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీకాంత్‌ను సీతక్క అభినందించారు. యువత ముందుకు రావాలని సమాజ సేవలో, సమాజ హితం కోసం పనిచేయాలని కోరారు. కులవృత్తులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం ఎన్నో చేయూత కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. కుల వృత్తుల వారు వాటిని ఉపయోగించుకోవాలని సీతక్క అన్నారు. తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తాటి గీత కార్మికులకు ఏజెన్సీ ప్రాంతాలలో సొసైటీలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క హామీనిచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఏసీ గౌడ ఐక్యవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు ముంజాల బిక్షపతిగౌడ్, అంతటి రమేష్‌గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంత గౌడ సమస్యలు పరిష్కరించాలి

గౌడ జేఏసీ గౌడ్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బిక్షపతిగౌడ్

నవతెలంగాణ - ములుగు

ఏజెన్సీ ప్రాంతంలోని గౌడుల సమస్యలు పరిష్కరించాలని గౌడ జేఏసీ, గౌడ్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతిగౌడ్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ ఆఫీస్‌లో మంత్రి సీతక్కకు వినతిపత్రం అందించి ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలోని గౌడ సొసైటీల పునరుద్ధరణ కోసం తప్పకుండాకృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చిందన్నారు. ఏజెన్సీలో గౌడులను ఎస్టీలుగా గుర్తించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత గౌడులను ఎస్టీలుగా గుర్తించాలని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ భవనం నిర్మించాలని, ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్, గౌడ జేఏసీ ములుగు జిల్లా నాయకులు అంతటి రమేష్‌గౌడ్, ఓడ రాజు గౌడ్, బండి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై మరమ్మతులు

ఎస్సై తాజొద్దీన్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డు ఐటీడీఏ పీఓ గెస్ట్‌హౌజ్, ఐటీడీఏ ఎదురుగా మూల మలుపు వద్ద ఏర్పడిన గోతులను పోలీసుల ఆధ్వర్యంలో పూడ్చివేసినట్లు ఎస్సై తాజొద్దీన్ తెలిపారు. సోమవారం గోతుల వద్ద కంకర, రెడ్‌మిక్స్ వేసి చదును చేయించారు. మూలమలుపులు ప్రమాదకరంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛంతంగా పూడ్చివేశామన్నారు. వా హనదారులు గోతులు, మూలమలుపును దృష్టిలో పెట్టుకొని వేగాన్ని తగ్గించి ప్ర యాణించాలన్నారు. గతంలో కూడా ఇక్కడ గోతులు పూడ్చినప్పటికీ వాహనాల రద్దీ వల్ల మళ్లీ గోతులు ఏర్పడుతున్నాయన్నారు. దీనిపై శాశ్వత పరిష్కారం కోసం దృష్టిపెడుతున్నట్లు తెలిపారు.

ఉచిత జ్యూట్ బ్యాగ్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఐటీడీఏ, మహిళలకు రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇనిస్టూట్ (ఆఎస్ఈటీఐ) ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు నిర్వహించనున్న జ్యూట్ బ్యాగ్‌ల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా అన్నారు. ఏటూరునాగారంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లలో జ్యూట్ బ్యాగ్ తయారీని 13 రోజుల పాటు శిక్షణ ఇస్తారన్నారు. మధ్యాహ్న భోజనం, వసతి కల్పించడంతోపాటు ఉచితంగా టూల్ కిట్ ను ఇవ్వనున్నారు. కనీస విద్యార్హత 10వ తరగతి, 18 నుంచి 45 ఏళ్ల వయస్సులోపు ఉన్న గిరిజన మహి ళలు ఈ పథకానికి అర్హులన్నారు. వారి తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు కలిగి కుట్టు మిషన్‌పై కొంత అనుభవం ఉన్న వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్స్, ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ ను ఈనెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో అందించాలని కోరారు. పూర్తి వివరాలకు 8330954571లో సంప్రదించాలన్నారు.

నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

మంత్రి సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సోమలగడ్డ క్రాస్ రోడ్డు ఎదుట ఉన్న పిఎస్ఆర్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ములుగు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో సీతక్క మాట్లాడారు. కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో చురుకుగా పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ పదవులను కైవసం చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్. పార్టీ పదేండ్లు అధికారంలోకి ఉన్న లక్ష ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరంలోనే 53000 ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. ఐటిడిఏ పరిధి నుండి గిరిజన ప్రాంతాల్లో ఇండ్లు ఎక్కువగా వచ్చేలా చూస్తామన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఊరూరా జెండా పండుగ నిర్వహించాలని, రిపబ్లిక్ డే పండుగ రోజు నాలుగు పథకాలు రైతు భరోసాతో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలులోకి వస్తున్నాయని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపు ప్రభుత్వం పెట్టిన పథకాలను గడప గడపకు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత పదవులు దక్కుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష?, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.



ప్యానల్ లాయర్స్, పారాలీగల్ వాలంటీర్స్‌కు శిక్షణ

నవతెలంగాణ-ములుగు

ఈనెల 18 నుంచి 20 వరకు రెండు రోజుల పాటు ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కోర్టు ప్యానల్ లాయర్స్, పారాలీగల్ వాలంటీర్స్‌కు చైల్డ్ ఫ్రెండ్లీ స్కీమ్ -2024పై న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి కన్నయ్యలాల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జె సౌక్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏం వినయ్ కుమార్, బార్ అసోసియేషన్ జెనరల్ సెక్రెటరీ కె.సునీల్ కుమార్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బి స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్ రాజ్‌కుమార్, జెజెబి మెంబెర్ సుభాష్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణ

21 నుండి నిర్వహించే

గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాం

లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు

జిల్లా ప్రజలు ఎలాంటి అపోహలు నమ్మొద్దు

జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు



నేటి నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందని, దరఖాస్తు తీసుకుంటామని, లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు, ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్రస్థాయి దరఖాస్తులు పరిశీలన చేయడం జరిగిందని అన్నారు. 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణకు ప్రజలు సహకరించాలని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని అన్నారు. రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు అందించనున్నట్లు తెలిపారు. ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని అన్నారు. 2023-24 కు ఉపాధి హామీ కింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని అర్హులను ఎంపిక చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని అన్నారు. గ్రామ సభలో అభ్యంతరాలను స్వీకరిం చడం జరుగుతుందని అన్నారు. గ్రామ సభల్లో ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగఖ దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామాల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపిడిఓలను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. లేదంటే కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 18004257109ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.



నేటి నుంచి 24 వరకు గ్రామ సభలు

తాడ్వాయి ఎంపీడీవో సుమన వాణి

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో ఈనెల 21 నుంచి అనగా నేటి నుంచి, 24వ తేదీ వరకు నాలుగు రోజులపాటు, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు అన్ని గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు తాడ్వాయి ఎంపీడీవో సుమన వాణి తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నేటి (మంగళవారం) నుంచి జరిగే గ్రామసభలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ రేషన్ కార్డుల వివరాలు గ్రామ సభ ముందు ఉంచబడతాయనీ ఆమె తెలిపారు. గ్రామ సభలలో రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయతీరాజ్ అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే వారుగ్రామసభలోనే ప్రత్యేకంగా ఏర్పర్చిన కౌంటర్లలో దరఖాస్తు ఇచ్చి రసీదు పొందొచ్చన్నారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-వాజేడు



చత్తీస్గడ్ రాష్ట్రం తార్లగూడెం గ్రామం నుండి మండలంలోకి అక్ర మంగా గుడుంబా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమో దు చేసినట్లు స్థానిక ఎస్సై ఎస్ రాజ్‌కుమార్ వెల్లడించారు. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపురం సీఐ బండారి కుమార్ తన సిబ్బందితో సోమవారం వాహన తనిఖీలు నిర్వహించారు. అదే సమ యంలో ఒక వ్యక్తి మోటార్ వాహనంపై అనుమానస్పదంగా వెళ్తుండగా అతనిని అదుపులో తీసుకొని పరిశీలించారు. పాలిథిన్ సంచులలో 120 లీటర్ల గుడుంబా లభించింది. వెంటనే సంచులను సేకరించి విచారించగా తార్లగూడెం గ్రామానికి చెందిన దుర్గం ప్రవీణ్ గా గుర్తిం చారు. అతని ద్విచక్ర వాహనం ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లతీఫ్, హెడ్ కానిస్టేబుల్ హరిప్రసాద్, పిసి నాగార్జున, చంద్రశేఖర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



'వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్‌గాడ్' ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత

నవతెలంగాణ-ఖానాపురం

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పాకాల సరస్సులో బయోడైవర్సిటీ పార్కులో వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్‌గాడ్ స్వచ్ఛంద సంస్థ పరిశుభ్రత కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సంస్థ 8537 పరిశుభ్రత కార్యక్రమాలలో పాల్గొని ఎన్నో అవార్డులు కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు. పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటటం, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం, విపత్తు కాలంలో అండగా నిలవడం, రక్తదానాల వంటి కార్యక్రమాలను చేపట్టి ఆదర్శంగా నిలుస్తుంది. ఈ సంస్థలో 150మంది స్వచ్ఛంద సేవకులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకై పాటుపడుతూ పరిశుభ్రత కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారు. అటవీ శాఖ వారు పనిముట్లు, చీపుర్లు చెత్త సంచులు వంటి సాధనాలను అందించినట్లు వారు పేర్కొన్నారు. హనుమకొండలోని దేవుని సంఘ సభ్యులు పర్యావరణపై అవగాహన కల్పిస్తూ, పరిశుభ్రతను పాటించాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు అనూజ్ అగర్వాల్‌లతో పాటు అధికారులు స్వచ్ఛంద సంస్థ సహాయకులు పాల్గొన్నారు.



మంద కృష్ణ అడుగుజాడల్లో ముందుకు..

నవతెలంగాణ-రాయపర్తి

ఏబిసిడి వర్గీకరణ విజయవంతంగా పూర్తి అయ్యేంతవరకు మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ముందుకు వెళ్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అయిత జంపి అన్నారు. మంగళవారం హన్మకొండ పట్టణంలో నిర్వహించిన లక్షల డప్పులు.. వేల గొంతుకల సభ సంఘీభావ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు ఆధ్వర్యంలో మండలం నుండి ఎమ్మార్పీఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ జాతి ఔన్నత్యానికి మందకష్ణ మాదిగ చేసిన కషి ఎనలేనిది అని కొనియాడారు. లక్షల డబ్బులు వేల గొంతుకల భారీ బహిరంగ సభను చరిత్రలో నిలిచిపోయే విధంగా విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ కందికట్ల విజయ మాదిగ దిశా నిర్దేశం మేరకు ఎమ్మార్పీఎస్ సంఘాన్ని పటిష్టం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి గారె నరేష్ మాదిగ, పిరని రాజు మాదిగ, ఐత చందు, శివ, పిరని ప్రవీణ్, రాకేష్, ప్రభాస్, మహేష్, గారే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని నెంబర్1 కాలనీ చెందిన గ్రామ పంచా యతీ సిబ్బంది సాధు శ్రీను తల్లి సాధు సమ్మమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల యువ నాయకులు కంది కృష్ణచైతన్యరెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాలవేసి, నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ చింతనెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ అన్నారు.గ్రామంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రథమ ప్రాధాన్యత పథకాలు రైతు భరోసా, 6గ్యారంటీలల మీద అర్హులందరికీ రేషన్‌కార్డుల లబ్ధికోసం నేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11గంటలకు గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామ సభలను వినియోగించుకోవాలి

నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలో నిర్వహిస్తున్న రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలపై నిర్వహించే గ్రామసభలను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దార్ ముప్పు కృష్ణ సూచించారు. మండలంలోని రేలకుంట అర్షనపల్లి, కన్నరావుపేట, కొండాపూర్, రామతీర్థం, ఆసరవెల్లి గ్రామాలలో జనవరి 21న, బుచ్చిరెడ్డిపల్లి మూడుచెక్కలపల్లి, రామతీర్థం, లెంకాలపల్లి, నల్లబెల్లి రుద్రగూడెం గ్రామాల్లో 22న, గోవిందాపురం, రాంపూర్, శనిగరం, ముచింపుల, కొండైలుపల్లి, మేడపల్లి గ్రామాలలో 23న, నందిగామ రంగాపూర్, మామిండ్లవీరయ్యపల్లి, ముచపులతండా, గుండ్లపహాడ్, గొల్లపల్లి గ్రామాల్లో 24న, ధర్మరావుపల్లి, నాగరాజుపల్లి, దస్తగిరిపల్లి, నారక్కపేట, బజ్జు తండా గ్రామాలలో 25నగ్రామసభలు ఉంటాయని తెలిపారు.



ప్రతి కూలీకి ఇందిరమ్మ భరోసా అందివ్వాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్

నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి కార్డు ఉన్న ప్రతి కూలికి ఇందిరమ్మ భరోసా కల్పించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, మండల కన్వీనర్ చీకటి ప్రకాష్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో పంచల రమేష్ పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ పెట్టుబడి సహాయం అందిస్తాం అంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఉపాధి హామీ పథకం కార్డు ఉండి పని చేసిన కార్మికులకు అందరికీ ఇందిరమ్మ భరోసా కింద పన్నెండు వేల రూపాయలు అందివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనస ప్రసాద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, బూస కుమారస్వామి, బట్టు సాంబయ్య, కోలా లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోను అప్పగింత

నవతెలంగాణ మహదేవపూర్

కాళేశ్వరం గ్రామానికి చెందిన సల్ల వసుమతి అనే బాధితురాలు తన సమ్‌సంగ్ ఎం-32 మొబైల్ ఫోన్‌ను కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకుంది. వెంటనే బాధితురాలు కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా వెంటనే కాళేశ్వరం పోలీస్ వారు ఫిర్యాదును తీసుకొని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఈఐ నెంబర్‌ను బ్లాక్ చేసి, హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఫోను ఉన్నట్లు గుర్తించి ఫోను రికవరీ చేసి సోమవారం బాధితురాలికి ఫోన్‌ను ఎస్ఐ తమాషారెడ్డి, వారి సిబ్బంది అప్పగించారు. కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో గత 20-25 ఫోన్లను రికవరీ చేసినట్టు ఎస్సై తెలిపారు.

నాటు సారాయి కేంద్రాలపై దాడులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని తూర్పు తండా, ఏనుగల్లు, మూడెత్తుల తండాలలో సోమవారం వర్ధన్నపేట ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది మరియు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ వరంగల్, అధికారి సిబ్బంది,స్థానిక పోలీసులు కలసి నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అజ్మీరా వాగ్య, తూర్పు తండాలో 10 లీటర్ల నాటు సారాయి, 25 కేజీల నల్లబెల్లం, 10కిలోల పటిక స్వాధీన పరచుకుని 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఈ దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వరూప, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ వరంగల్, ఇన్స్పెక్టర్ రమేశ్ చందర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సరిత, పర్వతగిరి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్స్ శరత్ కుమార్, అనిల్ కుమార్, వంశీకృష్ణ, పరుశురాం,జగదీష్, సంతోష్, రాజమౌళి పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు అందాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-రాయపర్తి

అధికారులు.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇల్లు పథకాల సర్వేను క్షేత్రస్థాయిలో చేపట్టి అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఉపోద్ఘాటించారు. మంగళవారం మండలంలోని గన్నారం గ్రామంలో చేపడుతున్న సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలి అన్నారు. చేపడుతున్న నాలుగు పథకాల సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. సర్వేపై అధికారులు ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలుపాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించాన్నారు. గ్రామ సభల్లో స్థానిక ప్రజలకు వచ్చే సందేహాలకు నివృత్తి చేసి సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. కలెక్టర్‌తో పాటు జిల్లా ప్రజా పరిషత్ కార్యనిర్వహణ అధికారి రామ్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, ఎంపిఓ ప్రకాష్, పీఆర్ ఏఈ శ్రీప్రియ, గ్రామ పంచాయతీ కార్యదర్శి కరుణశ్రీ, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వర్ధన్నపేట : గ్రామాలలో ప్రజా పాలనలో వచ్చిన రేషన్ కార్డు, పలు



దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల పట్ల అధికారులు వివిధ అంశాలపై గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా కలెక్టర్ సత్య శారద సోమవారం పరిశీలించారు. మండలంలోని రామోజీ కుమ్మరిగూడెంతండాలో తహసీల్దార్ విజయసాగర్ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా సర్వే ఉండాలన్నారు. సర్వేలో అధికారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, తహసీల్దార్ విజయసాగర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జీపి సిబ్బంది చందర్ స్థానిక తండావాసులు మల్లు నాయక్ పలువురు పలువురు పాల్గొన్నారు.

ఎన్ఎల్ఎం స్కీంకు దరఖాస్తులు చేసుకోవాలి

పశుసంవర్ధక శాఖ జేడీ.కె.వి నారాయణ

క్యాలెండర్ ఆవిష్కరించిన జర్నలిజం ప్రొఫెసర్ శ్రీకాంత్‌యాదవ్

నవతెలంగాణ-వరంగల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లైవ్‌స్టాక్ మిషన్ దరఖాస్తులు చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ హనుమకొండ జిల్లా జాయింట్ డైరెక్టర్ కె.వి నారాయణ అన్నారు. సోమవారం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్ డాక్టర్ అసోసియేషన్ బిల్డింగ్ ఎంజీఎం దగ్గర సంఘం జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. 2025 క్యాలెండర్‌ను డాక్టర్ కె.వి నారాయణ, జర్నలిజం ప్రొఫెసర్ దాడబోయిన శ్రీకాంత్‌యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ ప్రభుత్వం ప్రకటించిన జీవోలు గొర్లకు మేకలకు ఈ నెలలో ఏ రోగం వస్తున్న రోగాలు ముద్రించడం గొర్లకాపరులకు అవగాహన కలుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ లైవ్ స్టాక్ మిషన్.ఈ స్కీంలో కోటి. నుండి రూ.20లక్షల వరకు ఉందని, ఇందులో 50శాతం సబ్సిడీ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ఈ స్కీం కోసం ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం జర్నలిజం ప్రొఫెసర్ దడబోయిన శ్రీకాంత్‌యాదవ్ మాట్లాడుతూ గొర్ల మేకల పెంపకం దారుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారాన్ని కృషి



చేస్తున్న ఏకైక సంఘం గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం అని అన్నారు. గొల్ల కురుమలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదిగేందుకు గొల్ల కురుమలు ఉద్యోగ వ్యాపార రంగాలతో పాటు గొల్ల కురుమలు అన్ని రంగాలతో పాటు ఉద్యోగ రంగాల్లో కూడా ఎదగాలని అన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గొల్ల కురుమలు హక్కుల సాధన కోసం ఐక్యం అవ్వాలని వారు పిలుపునిచ్చారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ బాలకృష్ణ, సంఘం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, జిల్లా డైరెక్టర్ సంఘ ఉపాధ్యక్షులు బండారి నారాయణ,చిగుర్ల చేరాలు, గంద్రకోటి కుమార్, కాసాని పరశురాములు, నల్లబెట్ట చిన్నరాజు బెల్లం, ప్రేమ్ కుమార్, కుమారస్వామి, దాసరి నాగరాజు, మడక ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రుల దాతృత్వం

ప్రభుత్వ పాఠశాలకు లక్షా15వేల కళావేదిక నిర్మాణం

150మంది విద్యార్థులకు ప్లేట్ల అందజేత

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రులు లక్షాపదిహేను వేల విలువైన కళావేదికను నిర్మించారు. ఇంజనీరింగ్ చదువుతూ సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కసరబోయిన నాగరాజు జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు కసర బోయిన కట్టయ్య-రమాదేవి దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కళా వేదిక నిర్మాణం కొరకు కలాం ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భాషమియా, పరికి మధుకర్ సభ్యుల కోరిక మేరకు తమ కుమారుడి జ్ఞాపకాలు చిరకాలం నిలిచిపోవాలని, విద్యార్థులకు ఉపయోగ పడాలని కుమారుని జ్ఞాపకార్థం అందించామన్నారు. కళా వేదిక ప్రారంభ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చింతకింది సుజాత, గ్రామ



కార్యదర్శి కష్ణంరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి, పోగుల అశోక్, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు పులి దేవేందర్, కసరబోయిన నాగరాజు, అఖిల, లచ్చమ్మరమ, గ్రామస్తులు, యువజన సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలి

నల్లబెల్లి ఎస్సై వి గోవర్ధన్

నవతెలంగాణ-నల్లబెల్లి

పర్యావరణాన్ని కాపడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నల్లబెల్లి ఎస్సై వి గోవర్ధన్ అన్నారు. మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో చింతకింది కుమారస్వామి ఏర్పాటు చేసిన ఫ్రాంక్లిన్ ఎలక్ట్రిక్ మోటార్స్ షోరూం ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎస్సై గోవర్ధన్ మాట్లాడుతూ ప్రపంచంలో చమురు వాడకం తిరిగి ధరలు పెరిగిపోవడమే కాకుండా పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణం కాపాడవలసిన బాధ్యత తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాలుష్య రహిత ఎలక్ట్రిక్ వాహనాలను వాడడం చాలా మంచిదని అన్నారు. మండల కేంద్రంలో సిఆర్‌వి ఎలక్ట్రిక్ వాహనాల షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి వాహన దారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫ్రాంక్లిన్



ఎలక్ట్రిక్ మోటార్స్ ప్రతినిధి గడ్డం అప్పయ్య దాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు మోహన్‌రెడ్డి, చీకటి ప్రకాష్, గోనెల నరహరి, బొడిగె సమ్మయ్య, వైనాల వీరస్వామి, రేవూరి నరసింహారెడ్డి, భోగ భద్రయ్య, భూస కుమారస్వామి, శ్రీహరి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పోలే కుమారస్వామి తల్లి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సలహా సూచనల మేరకు సమాజ సేవ చేస్తున్నానని తెలిపారు. ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం తమ బాధ్యత అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సహాయ కార్యదర్శి ఘౌడిశెట్టి రామారావు, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందురామ్, మండల పార్టీ నాయకులు



పోగులకొండ వేణు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, పార్టీ ముఖ్య నాయకులు చిన్నల ఉప్పలయ్య, చందు మల్లేష్, గుడ్ల గురునాథము, కాత్రబోయిన రాజు, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని రాపల్లి కోట గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి నామినులకు ప్రమాద బీమా చెక్కులను సోమవారం పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా ఐపిఓ అజారుద్దీన్, సీనియర్ ఐపిపి గొట్టే శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. రాపల్లి కోట గ్రామానికి చెందిన కాత్రేవుల రాజక్క ఇటీవల ప్రమాదంలో చనిపోవడంతో ఆమె నామిని కాత్రేవుల రవికుమార్‌కు 15లక్షల చెక్కును, పలిమెల మండలం కామనపల్లి గ్రామానికి చెందిన ఆలం సత్యం ఇటీవల ప్రమాదంలో చనిపోవడంతో అతని భార్యశైలజకు రూ.10లక్షల చెక్కును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కాటమైనా రాజక, సమ్మయ్య, మాజీ ఉపసర్పంచి బట్టి శ్రీశైలం, రాపల్లికోట బిపిఎం శ్రావణి, సందీప్ ఇతర బీపీఎంలో లక్ష్మీనారాయణ ప్రవీణ్ శైలజ తోపాటు మహదేవపూర్ సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో అందరు బిపిఎల్ ం పాల్గొన్నారు.



వినతులు త్వరితంగా పరిష్కరించాలి

జీడబ్ల్యూఎంసి కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి వినతులు త్వరితగతిన పరిష్కరించాలని బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 23,హెల్త్, సానిటేషన్ 07, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 11,టౌన్ ప్లానింగ్ 30, మంచినీటి, సరఫరా 02, జనరల్ 04 మొత్తం 77 వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, సిహెచ్ ఓ రమేష్, బయలజిస్ట్ మాధవరెడ్డి, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ రైతు భరోసాలో అనర్హులను తొలగించాలి కలెక్టర్ ఫిర్యాదు

నవతెలంగాణ-వర్ధన్నపేట



ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా కింద లబ్ధిదారుల ఎంపికలో గ్రామాల్లో భూమి ఉన్న వారి పేర్లు ఎంపిక చేస్తున్నారని జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12000 ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం సాయం అందించనుంది. గ్రామాల్లో ఎంపిక చేసిన పేర్లలో భూమి ఉన్న వారి పేర్లే ఉన్నాయని నల్లబెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నల్లబెల్లి గ్రామంలో 40మంది పేర్లను ఎంపిక చేశారని, అందులో ఎకరం రెండు ఎకరాలతో పాటు ఐదు ఎకరాలు పైబడి ఉన్న రైతులు ఉన్నారని, వారికి ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా కింద భూమిలేని పేదలుగా ఎలా ఎంపిక చేస్తారని వారు అధికారుల తీరు పట్ల ఆరోపణలు చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మండల అధికారులు గ్రామాలలో అర్హులకే ప్రజా ప్రభుత్వ సాయం అందే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.



సంక్షేమ పథకాల కోసం గ్రామ సభల్లో నిలదీయండి

మున్సిపాలిటీలో విలీనంకై ప్రజా ఆమోదం లేదు

-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ -నర్సంపేట

సంక్షేమ పథకాలకై గ్రామ, వార్డు సభల్లో ప్రభుత్వాన్ని నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ద సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని సిటిజన్స్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ మున్సిపాలిటీలో గ్రామాల విలీన ప్రక్రియ ప్రజల అభిప్రాయంతో ఏకపక్షంగా గెజిట్ విడుదల చేసి బలవంతంగా గ్రామాలను విలినం చేశారన్నారు. విలీన గ్రామాల అభివద్ధి, సంక్షేమంపై ప్రజలతో ప్రభుత్వం చర్చించలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రూపులుగా విడిపోయి ప్రజలను , సామాన్యులను వేధిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్నది వారే కాపాడుతామంటూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నరని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 400 రోజులు గడిచిన నర్సంపేట మున్సిపాలిటీ అభివద్ధికి నిధులు రాలేదన్నారు. నిరుపేదలకు అసలైన అర్హులకే పథకాలు అందించాలి కాంగ్రెస్ పార్టీ కోటాలు వాటాలు ఉంటే గ్రామ సభలలో నిలదీయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన గహలక్ష్మిఇండ్లను కోర్టు అర్హులుగా తేల్చినట్లయితే వారికి కూడా ప్రభుత్వం అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలపై నిరసన కార్యక్రమాలు దశలవారీగా చేపట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. సొంత ఏజెన్సీ కాంట్రాక్టు పనుల కోసం నిధులను రద్దుచేసి పనులను మారుస్తున్నారని, సంవత్సర కాలం గడిచిందని, మీ పనితీరు ఏంటోతెలిసిపోయిందని ఎద్దేవా చేశారు. నిరుపేద ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా రూ.7 కోట్లతో ఏసీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తే మిగిలిన పనులు చేపట్టని పరిస్థితి ఉందన్నారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న ఐదేండ్లు లో ఏ పార్టీ వారైనా క్యాంప్ ఆఫీస్ మెట్లు ఎక్కారని, పార్టీలకు అతీతంగా తోచిన విధంగా సహాయ సహకారాలు అందించానని గుర్తు చేశారు. మీరు గ్రామ ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండా 9 గ్రామాలు విలీనం చేస్తూ గెజిట్ విడుదలు చేయడం ద్వారా ఈ రోజు గ్రామ ప్రజలు ఉపాధి హామీ పథకం కోల్పోతారుని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే విలీనా గ్రామాల పరిస్థితిపై ప్రభుత్వం.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర మాజీ డైరెక్టర్, మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, యూత్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, మహిళ కమిటీ బాధ్యులు, పట్టణ కమిటీ బాధ్యలు, విలీన గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ ప్రభుత్వ పాఠశాల 1998-99 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వవిద్యార్థులు 25ఏండ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుని సిల్వర్ జూబ్లీ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వగురువులు అంకమ్మ, సంజీవరెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మణ్ నాయక్ శ్రీనివాస్, సారయ్య, ప్రభాకర్‌రెడ్డి, కుమారస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని, తమ అనుభవాలు పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.అనంతరం పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చల్ల శ్రీనివాస్ రెడ్డి,సంతోష్, నాగభూషణం, శివకుమార్, ఉస్మాన్ ఖాన్, శ్రీనివాస్ జి, శ్రీనివాస్ ఎం, పూర్ణచందర్, కొమురయ్య, జగదీష్, శ్రీనివాస్ చల్ల, ప్రవీణ్,జ్యోతి,కల్పన, అన్నపూర్ణ, కవిత, శ్వేత, మంజుల, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం | జనవరి 21 2025 | www.navatelangana.com

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

ఎస్సై ఉపేందర్

నవతెలంగాణ-తొర్రూరు



గ్రామీణ ప్రాంతాల్లో యువకులు, స్వచ్ఛంద సంస్థలు, క్రీడాభిమానులు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని ఎస్సై ఉపేందర్ అన్నారు. సోమవారం క్రీడలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను నిర్వహిస్తూ, క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతి ఒక్కరు దోహదపడాలని పిలుపునిచ్చారు. అనంతరం బదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ మండల అధ్యక్షుడు, క్రీడల నిర్వహకులు సాయినాథ్ మాట్లాడుతూ ఈనెల 25, 26న తొర్రూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో జరిగే ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి డబుల్స్ షటిల్ క్రీడోత్సవాల కరపత్రాన్ని ఎస్సై ఉపేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు ఎస్.గణేష్, జి.ఉదయ్ తేజ్, ఎ. సన్నీ తదితరులు పాల్గొన్నారు. పూర్తి సమాచారం కోసం 8919778628, 9347629293, 868834358 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, శెట్టి వెంకన్న

నవతెలంగాణ-డోర్నకల్/గార్ల:



ఈ నెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న కోరారు. డోర్నకల్ మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సోమవారం గోడ పత్రిక ను ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో మతతత్వ బీజేపీ పార్టీ కేంద్రంలో మత రాజకీయాలు చేస్తూ కుల, మతాల మధ్య చిచ్చు రేపుతుందని విమర్శించారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ దేశ ప్రయోజనాలను మంట గలుపుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొమ్మన అశోక్‌కుమార్, మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, శ్రీను, పి.వెంకట్రాములు, బి మురళీ, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రామ సభలు

నవతెలంగాణ-గార్ల:

మండల వ్యాప్తంగా నేటి నుండి అయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మంగమ్మ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 21వ తేదీన ఉదయం 9 గంటలకు బాలాజీ తండా, పోచారం, పెద్ద కిష్టాపురం, మర్రిగూడెంలో, మధ్యాహ్నం 2 గంటలకు శేరిపురం, కోట్యానాయక్ తండాలో,2 2వ తేదిన ఉదయం 9 గంటలకు పుల్లూరు, ముల్కనూరు, సీతంపేట, రాంపురంలో, 23వ తేదీన ఉదయం 9 గంటలకు చిన్న బంజార, చిన్న కిష్టాపురం, మద్దివంచ, బుద్దారం, మధ్యాహ్నం 2 గంటలకు సత్యనారాయణపురం, రాజు తండాలో, 24వ తేదీన ఉదయం 9 గంటలకు గార్ల, బిఆర్ఎన్ తండా, పినిరెడ్డిగూడెం, మధ్యాహ్నం 2 గంటలకు గోపాలపురంలో సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈగ్రామ సభలను ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ేంషన్ కార్డులపై గ్రామ సభ నిర్వహిస్తామని ప్రజలు అందుబాటులో ఉండి గ్రామ సభలో పాల్గొనాలని కోరారు.

పేకాట స్థావరాలపై దాడులు

ఆరుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల:

పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి ఆరు గురిపై కేసు నమోదు చేసిన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎస్‌కే.రియాజ్ పాషా తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బుద్దారం సమీపంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి గుగులోతు రమేష్, బానోతు పాండు కుమార్, భూక్య సంతులాల్, వాంకుడోతు సురేష్, వాంకుడోతు సురేందర్, వాంకుడోతు సంతోష్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుండి రూ.6360, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసి సీజ్ చేసినట్లు చెప్పారు. ఈసందర్భంగా ఎస్సై రియాజ్ పాషా మాట్లాడుతూ మండలంలో అక్రమంగా పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాఠశాలకు విరాళం

నవతెలంగాణ-కురవి



మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, సూదనపల్లిలో 2025 నుండి జీవిత కాలం వరకు కన్నెగంటి వెంకటరమణ- పద్మావతి దంపతులు ప్రతి సంవత్సరం రూ.3601లను తన తల్లి, తండ్రి అయిన స్వర్గీయ కన్నెగంటి వీరభద్రయ్య-సౌభాగ్యమ్మ, బాబాయ్ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కన్నెగంటి బద్రీనారాయణల జ్ఞాపకార్థం మెమోంటో, డబ్బులలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్నకి సోమవారం అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రదీప్ కుమార్ సారంగం, బాలరాజు అంజద్ పాషా, శుభ, ప్రగతి, సరోజ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

చిగురిస్తున్న ఆశలు..!

పదేండ్లుగా కొత్త కార్డుల కోసం ఎదురుచూపులు

26 నుంచి కొత్త ఆహార భద్రత కార్డులు

ప్రభుత్వ నిర్ణయంతో ఆశావాహుల్లో ఊరట

నవతెలంగాణ-తొర్రూరు

కొత్త రేషన్ కార్డుల జారీకి ఎట్టకేలకు మోక్షం లభిస్తుందనే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాదాపు పదేండ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారిలో ఆశలు చిగురిస్తున్నాయి. ఈనెల 10న జిల్లా కలెక్టర్లు రాష్ట్రస్థాయి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈనెల 26 నుంచి 4 పథకాలు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించారు. ఈమేరకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఈఅంశాన్ని పట్టించుకోకపోవడంతో దరఖాస్తుదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంతో కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి కొంత ఊరట లభించినట్లు అయింది.

- **కొత్త రేషన్ కార్డుల కోసం 45,280 కుటుంబాలు దరఖాస్తు**



జిల్లావ్యాప్తంగా ఇప్పటికే సుమారు 45 వేల 280 కుటుంబాలు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లా లోని తొర్రూరు మండలంలో 3 వేల 743 కుటుంబాలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అలాగే పెద్దవంగర మండలంలో ఒక వెయ్యి 574, నెల్లికుదురు మండలంలో 3 వేల 342, నర్సింహులపేట మండలంలో 2525, మరిపెడ మండలంలో 5447, మహబూబాబాద్‌లో 6988, కురవిలో 4540, కొత్తగూడెంలో ఒక వెయ్యి 316, కేసముద్రంలో 3691, గూడూరులో 2359, గార్లలో ఒక వెయ్యి 978, గంగారంలో 440, డోర్నకల్‌లో 3420, బయ్యారంలో 1886, దంతాలపల్లిలో 2015, చిన్నగూడూరు మండలంలో ఒక వెయ్యి పదహారు కుటుంబాలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా కొత్త రేషన్ కార్డుల జారీపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలి.

బొల్లం అశోక్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు



జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయాలి. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేక నిరుపేదలు చాలా మంది ఇబ్బందులు పడ్డారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం, నిత్యవసర సరుకులు అందజేసి పేదలను ఆదు కోవాలి.

మార్గదర్శకాలు వచ్చాయి

శ్రీనివాస్, తహసీల్దార్



కొత్త రేషన్ కార్డుల మంజూరు గురించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చాయి. ప్ర భుత్వ సూచనల మేరకు కుటుంబ సర్వే ఆధారంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయబడుతుంది.

సంస్కృతి సాంప్రదాయాలపై ఢిల్లీ సభలో వివరణ

మోడల్ స్కూల్ ప్రతినిధి, ఆంగ్ల అధ్యాపకులు ఆంటోని డిసోజ



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు చరిత్రలో చెరిగిపోని ముద్ర వేసుకున్నాయని, అట్లాగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం సాగిన మహోత్తరమైన పోరాటం అన్ని కులాలను ఏకం చేసిన ఘన చరిత్ర కలిగిందని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ప్రతినిధి బృందం సభ్యులు, మరిపెడ మోడల్ స్కూల్ ఆంగ్ల అధ్యాపకులు ఆంటోనీ డిసౌజ అన్నారు. ఢిల్లీలో జరిగిన నూతన విద్యా విధానం-2020లో భాగంగా ఈనెల 8న న్యూ ఢిల్లీ లో ప్రారంభమైన సభలో ఆయన మాట్లాడారు. ఇన్ సర్వీస్ ట్రైనింగ్ ' సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రేనింగ్'లో 9 రాష్ట్రాలకు చెందిన 116 ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం 20 రోజులపాటు జరిగే ఈనెల 28న ముగియనుందని వివరించారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుండి 10 మంది ఉపాధ్యాయులు, వివిధ జిల్లాల నుండి వెళ్లడం జరిగిందన్నారు. ఈసందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఆంటోనీ డిసౌజా తెలంగాణా చరిత్ర, సంస్కృతి, ఉద్యమం గురించి బతుకమ్మ బోనాల విశిష్టతల గురించి సవివరంగా వివరించినట్లు తెలిపారు. బతుకమ్మ బోనాలు, పేరిణి నృత్య ప్రదర్శన కూడా జరిగిందన్నారు

అబాకస్ పోటీల్లో సిద్ధార్థ విద్యార్థిని లాస్య ప్రతిభ

జోనల్ స్థాయిలో ప్రథమ బహుమతి



నవతెలంగాణ-తొర్రూరు

అబాకస్ పోటీల్లో పట్టణంలోని సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో తాజాగా హనుమకొండలోని ఫాతిమా నగర్‌లో బిషప్ బెరట్టా హైస్కూల్‌లో నిర్వహించిన అబాకస్ టాలెంట్ పోటీల్లో పాల్గొన్న సిద్ధార్థ హై స్కూల్ 4వ తరగతి విద్యార్థిని సుధగోని లాస్య ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. నిర్వాహకులు విద్యార్థినికి మెమెంటో, సర్టిఫికెట్ అందజేశారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో విద్యార్థిని లాస్యను పాఠశాల కరస్పాండెంట్ మూర్తినేని జయప్రకాష్ సత్కరించారు. స్టార్ జూనియర్స్, సీనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహించగా జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి పొందిన లాస్యను పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం | జనవరి 21 2025 | www.navatelangana.com

డ్రగ్స్ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కలిసి రావాలి

నవతెలంగాణ-తొర్రూరు



డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్‌లు పిలుపునిచ్చారు. ఈనెల 22న పాలకుర్తిలో జరిగే డ్రగ్స్ నియంత్రణ పై జరుగు అవగాహన సదస్సుకు భారీగా యువత తరలి రావాలని పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో మేనేజ్‌మెంట్ విద్యార్థులను యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి కోరారు. జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి క్యాంప్ ఆఫీస్ నుండి రాజీవ్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, అనంతరం రాజీవ్ చౌరస్తాలో అవగాహన సదస్సు జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ అనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో హాజర్ డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, టౌన్ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, గిరి, తదితరులు పాల్గొన్నారు.



కీడా సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయం

విద్యుత్ శాఖ డీఈ విజయ్, ఎస్సై మురళీధర్ రాజు

బహుమతుల ప్రధానోత్సవం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం తాళ్లపూస పెల్లి గ్రామంలో సంక్రాంతి పండుగల సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ గ్రామస్థాయి క్రీడలు, ముగ్గుల పోటీలను నిర్వహించారు. బహుమతి ప్రధానోత్సవా కార్యక్రమ సభ సీపీఐ(ఎం) పార్టీ గ్రామ కార్యదర్శి మాద శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈసభా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, మహబూబాబాద్ డివిజన్ విద్యుత్ శాఖ డిఈ విజయ్, కేసముద్రం మండల సబ్ ఇన్స్‌పెక్టర్ ఎస్సై మురళీధర్ రాజు, సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు కుర్ర మహేష్, గోడిశాల వెంకన్నలు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంత గొప్పగా సాంస్కృతిక క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈపోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ కన్సోలేషన్ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి డీఈ, ఎస్సై చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు, రైతుసంఘం నాయకురాలు మండల నాగమ్మ, తులసి, మొగ్గ రాజశేఖర్, వెంకన్న, మునిత, గ్రామపెద్దలు మండ శ్రీనివాస్, గొర్రె వెంకన్న, రాచర్ల రాములు, సత్తయ్య నరిటి కొమురయ్య, గాండ్ల యాదగిరి, విద్యార్థి ఉద్యమ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎఐకేఎంఎస్‌ల విలీన సభ

ఎఐకేఎంఎస్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్

రెండు వేర్వేరు నిర్మాణాలు కలిగిన అఖిల భారత రైతు కూలి సంఘం విలీన సభ మహబూబాబాద్ పట్టణంలో విజయవంతంగా ముగిసిందని ఒకే సంస్థగా విలీనమైన ఎఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా మామిడాల భిక్షపతి, మండల వెంకన్నలు ఎన్నికయ్యారు. 12 మందితో కార్యనిర్వాహక వర్గంతో పాటు 27 జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 35 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. సంఘానికి రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా సీనియర్ నాయకులు వక్క వంతుల కోటేశ్వర్‌రావు కొనసాగుతారు. ఎన్నికైన కార్యవర్గంతో జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య ప్రతిజ్ఞ చేయించారు. ఈసమావేశంలో గౌని ఐలయ్య, బండారి ఐలయ్య, హలవత్ లింగయ్యతో పాటు హర్జియా, డేవిడ్‌కుమార్, సామ పాపయ్య, జడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల పార్టీ అధ్యక్షులుగా రమేష్ ఎన్నిక

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన పునూతల రమేష్ ఎన్నికైన సందర్భంగా మండల సర్వసభ్య సమావేశం స్థానిక గణపతి మినీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన ఉప్పునూతల రమేష్‌కు మండల పార్టీ బాధ్యతలు అప్పజెప్పారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వల్లప్ప వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రడం వెంకన్న, అసెంబ్లీ కన్వీనర్ వేముల కొమ్మాల్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, గాంతి వెంకటరెడ్డి, బోగోజు నాగేశ్వర చారి, బోనగిరి ఉపేందర్, లంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, జమ్ముల గోపాల్‌రెడ్డి, ఎల్లబోయిన కరుణాకర్, మల్యాల రాములు, దేవిరెడ్డి, కాట వెంకా రెడ్డి, ప్రేమ్‌కుమార్, వెలుపుల ఐలయ్య, బెజ్జం సురేష్, వీరభద్రాచారి, బొల్లోజు వీరాచారి, బండి వెంకన్న, బానోతు సంపత్, చంద్రకళ, సింగంశెట్టి, మధుకర్ కొండపల్లి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై దాడి విలువల పతనానికి నిదర్శనం

రాచకొండ ఉపేందర్,

టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-మహబూబాబాద్









ఉపాధ్యాయులపై అకారణంగా జరుగుతున్న దాడులు సమాజంలో విలువల పతనానికి నిదర్శనమని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాములుపై జరిగిన దాడికి మధ్యాహ్న భోజన సమయంలో సోమవారం బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు బద్రు, పి.మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాష్, జి.పవన్‌రాజ్, బి.శ్రీదేవి, కుప్పం సూర్యతేజ, బానోతు శంకర్, గిద్దే శృతిలు పాల్గొన్నారు.

గూడూరు:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములుపై డిసెంబర్ 23న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకుమ్మడి దాడికి నిరసనగా మండలంలోని ఆయా ఉపాధ్యాయుల సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో . నిరసన వ్యక్తం చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఈక ఆదినారాయణ, దబగట్ల రమేష్, రవిచంద్ర, ఈసాల లక్ష్మయ్య, .ముయ్యబోయిన వెంకన్న, ఊకె శ్రీనివాస్, గుంటి శ్రీను, కమలాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పార్నంది రామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు మేడ జగ్గయ్య, రఘు, మోకాళ్ళ వెంకన్న. చుంచ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, తుక్కుగూడ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, కంబాలపల్లి రాములుపై డిసెంబర్ 23న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణారహితంగా మూక దాడికి పాల్పడ్డారు, దాడులకు పాల్పడ్డ వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామ హైస్కూల్‌లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పర్వతగిరి పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు నట్ట రవి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బానోతు హరినాయక్, పీఆర్‌టీయూ నాయకురాలు, బి.గీత, ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, అక్షరం ప్రభాకర్, రవికుమార్, ఎ.శ్రీనివాస్, ఉమా, రాధిక, కృష్ణ, రామాచారి, నాగవర్ధన్, రాజేష్, శ్రీలతలు పాల్గొన్నారు.

కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న సమయంలో రాములుపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత నెల డిసెంబర్ 23వ తేదీన పాఠశాల వర్కింగ్ అవర్స్‌లో బయట నుండి వచ్చిన వారు, ప్రభుత్వ పాఠశాలలోని పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్యను అందిస్తున్నటువంటి గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు కంబాలపల్లి రాములు సార్ పై మూక దాడి చేయడం చాలా హేయమైన చర్య అని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్ఎం గంగుల శ్రీనివాస్, సదయ్య, చందర్, నరసింహారెడ్డి, కుమారస్వామి, మధు, మదన్మోహన్, నాగయ్య, శ్రీనివాస్, భద్రాసింగ్, రాజేందర్, నిజామియా, సత్యనారాయణ, శ్రీనివాసులు, లక్ష్మీకుమారి, శ్రీవిద్య, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్‌రూరల్:

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములుపై ముకుమ్మడిగా దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని కోరుతూ అన్ని ఉపాధ్యాయ సంఘాల పిలుపుమేరకు సోమవారం తొర్రూరు మండలంలోని హరిపిరాల హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్‌టీయూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి, పీఎస్ హెచ్ఎం దర్గయ్య ఉపాధ్యాయులు ఎం.రవి, మధుకర్, నారాయణ, కుమార్, సంపత్‌కుమార్, శంకర్, రవీందర్, తస్లీమా సుల్తానా, మహేందర్, సంపత్, చంద్రప్రకాష్, ఆంజనేయులు, రాజు, రవి, శ్రీనివాస్, అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

శారీరక శ్రమ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటుంది

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

శారీరక శ్రమ చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. సోమవారం నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో 18, 20వ తేదీలలో మహబూబాబాద్ పట్టణంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాద్ క్రీడ ప్రాంగణంలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ గెలుపొందిన యువతకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర, చత్రపతి శివాజీ, యూత్ అధ్యక్షులు అచ్చ సుజిత్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.శ్రీనివాస్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



రిజిస్ట్రేషన్ శాఖ నిధుల ఖర్చుకు అనుమతి ఇవ్వండి

మున్సిపల్ కమిషనర్ శ్రీదేవికి పాలకమండలి వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్



రిజిస్ట్రేషన్ ద్వారా మహబూబాబాద్ నుంచి పార్టీకి కేటాయించిన రూ.పది కోట్లు వివిధ ఖర్చుల నిమిత్తం వినియోగించుకోవడానికి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్నలు హైదరాబాద్‌లో కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ టీకే శ్రీదేవిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఉపాధ్యాయుల నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-కొత్తగూడ

గంగారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోమట్లాగూడెంలో సోమవారం ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.స్వర్ణ కుమారి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై మూక దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.వీరస్వామి, ఎ.శ్రీకళ, ఇ.సారంగపాణి, ఎండీ.సాహెదా, సీహెచ్.వినయ్‌కుమార్, కౌసర్ జహన బేగంలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | జనవరి 21, 2025 | www.navatelangana.com

హెచ్ఎంపై దాడిచేసిన దుండగులనుశిక్షించాలి

నవతెలంగాణ-వేలేరు



తుక్కుగూడ హెచ్ఎంపై దాడి చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలంలోని వివిద ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించి, మద్యాహ్న బోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా ఉపాద్యాయులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై డిసెంబర్ 23 న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనపై దాడులకు పాల్పడ్డ వారి పైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. వివిధ సందర్భాల్లో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలను కుల మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్, పిఆర్టియుటిఎస్, టిఎస్ యుటిఎఫ్, జిహెచ్ఎం అసోసియేషన్, తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

వరంగల్ ఎన్ఐటీలో కాంక్లేవ్ ప్రారంభం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



జాతీయ సాంకేతిక సంస్థ (ఎన్ఐటి) వరంగల్ రెండు రోజులపాటు లైబ్రేరియన్లు, పబ్లిషర్లతో నిర్వహిస్తున్న కాంక్లేవ్ కార్యక్రమాన్ని సోమవారం తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ ఎండి.రియాజ్, కేయూవీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం ఎన్ఐటి వరంగల్ లైబ్రేరియన్ డాక్టర్ వై. శ్రీనివాసరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా లైబ్రరీ అడ్వైజరీ కమిటీ చైర్మన్, ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ ఆనంద్ కిశోర్ ప్రసంగించగా ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి లైబ్రరీను అభినందించారు. తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర ఎండి.రియాజ్ వరంగల్ చారిత్రక సాంస్కతిక ప్రాముఖ్యతను వివరించారు. ఈ సమావేశాన్ని నిర్వహించినందుకు ఎన్ఐటి వరంగల్‌ను అభినందించారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు

మండల పరిధిలోని పంతిని గ్రామానికి చెందిన మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ మతి చెందగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేసి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. అనంతరం ఐనవోలు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన రాజారపు మల్లేశం మతి చెందగా పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్ర పాల్గొన్నారు. అనంతరం రాంనగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సొసైటీ మాజీ చైర్మన్ బోయినపల్లి లక్ష్మీ నరసింహారావు దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యా కేఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ పోస్టర్‌ను ఆవిష్కరించిన కేయూ విసి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి అయిన ఎర్రోళ్ల వంశీ ఎమ్మెస్సీ సైకాలజీ స్టూడెంట్ ఎన్ ఎస్ యు ఐ హనుమకొండ జిల్లా నాయకులు వీరి అద్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ మెంబర్‌షిప్ పోస్టర్ ను కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అశోక్ నాయక్, అంతర్జాతీయ క్రీడాకారుడు అలోజీ, చరణ్, అజయ్, శ్రీకాంత్, రాకేష్, ప్రవీణ్, నెహ్రూ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి జిమ్నాస్టిక్స్ కు దేవకి ఎంపిక

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కోల్ కతాలో జరగనున్న అఖిలభారత పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్పీఎఫ్) జిమ్నాస్టిక్స్ పోటీలకు కందికొండ దేవకి ఎంపికైనట్లు హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. జాతీయస్థాయి పోటీలు కోల్‌కతా సాల్ట్ లేక్ స్టేడియంలో ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు జరగనున్నాయి. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన దేవకిని డివైఎస్ఓ అశోక్ కుమార్, హనుమకొండ ఎస్జీఎఫ్ కార్యదర్శి దస్రు నాయక్, జిమ్నాస్టిక్స్ కోచ్‌లు నరేందర్, దేవకి, క్రీడ శాఖ కోచ్ లు శ్రీమాన్, ప్రశాంత్, అఫ్జల్, కె.రమేష్, కె.రాజు, విష్ణు, నవీన్, జీవన్, ప్రభుదాస్, రమేష్ అభినందించారు.

ప్రకాష్‌కు ఉత్తమ పర్యావరణవేత్త అవార్డు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రముఖ పర్యావరణ పరిరక్షకుడు ప్రకాష్‌ను రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారు ఆదివారం రాత్రి ఫోర్టు వరంగల్ లోని రోటరీ క్లబ్ కార్యాలయంలో ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డుతో ప్రకాష్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి.రమేష్, శరత్ బాబు, రాజగోపాల్, మామిడి రమేష్, వేణుగోపాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ సేన నియోజకవర్గ ఇంచార్జీగా సుమన్‌గౌడ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

కేటీఆర్ సేన వర్ధన్నపేట నియోజకవర్గం ఇంఛార్జిగా మండలం ముచర్ల గ్రామానికి చెందిన చిర్ర సుమన్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ సోమవారం చిర్ర సుమన్ గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండలం గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ పరిధిలోని ముచ్చర్ల గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శ్రీ సాయి స్వచ్ఛంధ సంస్థ ఆద్వర్యంలో సంస్థ వ్యవస్థాపకుడు,పూర్వ విద్యార్థి గ్రామస్తుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్లు , కంపాక్స్ లు , పెన్సిల్లు, తదితర సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రంగానాద్, సంస్థ సభ్యులు స్థానికులు , పూర్వ విద్యార్థులు పులేంట్ల శ్రీధర్, చిర్ర రాజేష్, చిర్ర శ్రవణ్, మట్టెడ అనిల్, మట్టెడ కరుణాకర్, మట్టేడ తేలు కుంట్ల సతీష్, శ్యామ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ పరిధిలోని మడికొండకు చెందిన పసునూరి దుర్గయ్య అనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు సోమవారం వారి నివాసానికి వెళ్లి మృదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల మహాధర్నా విజయవంతం చేయాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం

ఈనెల22న మండల కేంద్రంలో నిర్వహించనున్న రైతు మహాధర్నాకు అత్యధిక రైతులు పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు మోసపూరితమైన కాంగ్రెస్ పార్టీ రైతులను వంచించి దగా చేసింది.రైతు మహా ధర్నాకు అత్యధిక రైతులు పాల్గొని విజయవంతం చేయగలరు. ఈ కార్యక్రమంలో గండి యాదగిరి, చౌదరపెల్లి శేఖర్, ఎదునూరి వీరన్న, మబ్బు కరుణాకర్, గువ్వల రవి, నల్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన పాలకుర్తి సీఐ

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండల కేంద్రంలో గిరగాని సుధాకర్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర సిటీ టైమ్స్ పత్రిక క్యాలెండర్ ను పాలకుర్తి సీఐ. జి. మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్ సోమవారం రోజున , పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ . మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి లాగా ఉండాలని అన్నారు. సామాన్య ప్రజల సమస్యలను ప్రభుత్వం దష్టికి తెచ్చే విధంగా కషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ టి. వి .రిపోర్టర్ తోడేటి ఆంజనేయులు, నవ తెలంగాణ రిపోర్టర్ మాసంపల్లి నాగయ్య, ఆంధ్రప్రభ రిపోర్టర్ తూటి పరుశరాములు, జనం న్యూస్ రిపోర్టర్ గాదెపాక కిరణ్, తెలుగు ప్రభ రిపోర్టర్ గజ్జి సంతోష్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త నంద్యాల ఉమాకర్ తదితరులు, పాల్గొన్నారు.

ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండలంలోని సూర్య బండ తండాలో జిల్లా పశుగణాభివద్ధి సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సాంకేతిక సహకారంతో ఉచిత గర్భకోశావ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 60 పశువులకు డాక్టర్ ఎస్.నేహా గర్భకోశ వ్యాధుల నిర్ధారణలు చేసి మందులు పంపిణీ చేశారు . ఈ శిబిరానికి జిల్లా పశుగణాభివద్ధి సంస్థ సూపర్వైజర్ ఏ జైపాల్ రెడ్డి, జేవివో సుభద్ర, గోపాల మిత్రులు కే.నాగేష్, డి.శ్రీనివాస్, పాడి రైతులు పాల్గొని శిబిరమును విజయవంతం చేయడం జరిగినది.

బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని శ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కు ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ తన వంతు సహాయంగా రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. రవీందర్ మాట్లాడుతూ యాదవుల కులస్తులకు బీరన్న దేవాలయానికి ఆర్థిక సాయం అందజేయాలని వారు కోరిన వెంటనే నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఆత్మకూరు మండలంలోని మూడు గ్రామాలకు ఆత్మకూరు, గుడెప్పహడ్, తిరుమలగిరి గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా బీరన్న దేవాలయాన్ని నిర్మిస్తున్నామని కమిటీ చైర్మన్ మంతుర్తి రవి అన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మిరియాలకుమార్, సహకార్యదర్శి కాడ వేన రమేష్, కమిటీ సభ్యులు సాంబయ్య, ఓదెలు, రవీందర్, ఐలుకొమురు, నాగన్న, సతీష్, రవి, కుమార్, రాజకుమార్తి తదితరులు ఉన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజిపేట్ దర్గా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల , ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాఠశాలల్లో సోమవారం డిటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కటుకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ హెచ్ఎం రాములుపై జరిగిన మూక దాడిని ఖండిస్తూ భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేసిశిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం బి.సతీష్‌పాల్, హెచ్ఎంలు ఎండి.మక్బుల్ హుస్సేన్, రమాదేవి, ఉపాధ్యాయులు బి.సునీత, బి.సరోజ, టి.రాంగోపాల్, శంషుద్దీన్, డి.వేణుగోపాల్ రెడ్డి,రిటైర్డ్ టీచర్ షర్ఫోద్దీన్ వరలక్ష్మి, మునవర్ హుస్సేన్, కార్తీక్ ,చాంద్ సుల్తాన,మునవర్ యాస్మిన్,శాద్మిన్ భానో, మేరీ,విజయ, రేష్మ,ధనలక్ష్మి ,స్వర్ణ మేరీ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేపెన్షనర్స్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట పట్టణం, రైల్వేసంఘ కార్యాలయంలో కేయూ అనుబంధ సంస్థ పిడబ్ల్యూఎఆర్/కె జెడ్‌జే బ్రాంచ్ అన్యువల్‌డే, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ఏర్పాటు చేసిన రైల్వేపెన్షనర్స్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో విశిష్టఅతిథిగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పాల్గొనీ క్యాలెండర్ డైరీ లను ఆవిష్కరించారు. అసోసియేషన్ సభ్యులకు దాదాపు 350 మంది పెన్షనర్లకి భోజనం సదుపాయం ఏర్పాటు చేసినారు. కార్పొరేటర్ జక్కుల కి సంగ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ రైల్వే అసోసియేషన్ సభ్యులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ వారికి ఎల్లవేళలా తోడుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ అసోసియేషన్ ఆఫ్ రైల్వేస్ జాతీయ కార్యదర్శి కృ ష్ణమాచార్యులు, జోనల్ ప్రెసిడెంట్ నారాయణ, జోనల్ సెక్రెటరీ విద్యాసాగర్, డివిజనల్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, బ్రాంచ్ ప్రెసిడెంట్ కష్ణమూర్తి, బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్ రావు, వర్క్ షాప్ బెజవాడ డివిజనల్ ప్రెసిడెంట్ చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేష్, చంద్రమోహన్, ఆఫీస్ బేరర్ సత్యనారాయణ, బాబు, రాజ్, దేవదాస్, ఆర్.ఎల్ ప్రసాద్, భాస్కర్, చీఫ్ ఎండి.అలీ, చీఫ్‌అడ్వైజర్ శ్రీడి.విబిప్రసాద్, కమిటీ మెంబర్లు, సుధాకర్, మురళి, కొండ్ర నర్సింగ్, రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్, సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

నలుగురు వ్యక్తులకు సమాజసేవ శిక్ష

నవతెలంగాణ-ఎన్జీఓస్ కాలనీ

మద్యం సేవించి వాహనం నడిపిన నలుగురు వ్యక్తులు కాజిపేట్ ట్రాఫిక్ పోలీసులకు చిక్కడం తో రెండు రోజులు సమాజసేవ చేయాల్సిందిగా కోర్టు తీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే కాజీపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి నాగబాబు తెలిపిన వివరాల ప్రకారం దేవర సది, అలకుంట కుమారస్వామి, అలకుంట మల్లేష్, నర్రావుల రాకేష్ లు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా కాజిపేట్ ట్రాఫిక్ పోలీసులు సోమవారం రెండవ తరగతి కోర్టు న్యాయమూర్తి కె, రాజశేఖర్ రెడ్డి ఎదుట కాజిపేట్ ట్రాఫిక్ కోర్ట్ కానిస్టేబుల్ బి. కుమార్ హాజరు పర్చగా రెండు రోజులు సమాజసేవ చేయాల్సింది అని తీర్పు ఇవ్వడంతో తీర్పును అనుసరించి కాజిపేట్ సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ఎదుట హాజరు పరిచమన్నారు.

నవతెలంగాణ
11
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
మంగళవారం జనవరి 21, 2025



ఉపాధ్యాయ సంఘాల నిరసనలు

నవతెలంగాణ-మహదేవపూర్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ జెడ్‌పి హెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు కంబాల రాములుపై దాడి జరిగిన విషయం విధితమే. దీనికి నిరసనగా సోమవారం వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మహదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. డీటీఎఫ్ జిల్లా కన్వీనర్ బి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడి విధులకు భంగం కలిగిస్తున్న మతోన్మాద శక్తులను శిక్షించాలన్నారు. పీఆర్‌టీయూజిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ మాట్లాడుతూప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఎంఈఓ బి ప్రకాష్‌బాబు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి రాజిరెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి సరిత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్ తిరుపతిరెడ్డి, కళ్యాణి, ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎం మధు, పీఆర్‌టీయూ తెలంగాణ మండల శాఖ అధ్యక్షులు జి రాజయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాములుపై జరిగిన దాడిని నిర సిస్తూ సోమవారం పీఆర్టీయు సంఘం పిలుపు మేరకు మండలం లోని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, మొగుళ్లపల్లి జెడ్పీహెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులపై దాడి చేసిన బాధ్యులపై చర్యలు తీసుకో వాలని, భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా కూడా సుమోటోగా కేసు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల అధ్య క్షులు పోలు నాగరాజు, ప్రధాన కార్యదర్శి గడ్డం అనిల్ కుమార్,ఎస్సి ఎస్టి జిల్లా అధ్యక్షులు గొర్రె విజయభాస్కర్ ,జిల్లా కార్యదర్శి బోయిని కుమారస్వామి, ఉపాధ్యాయులు రాజయ్య, సురేందర్, రాజు, చందర్, భాగ్యశ్రీ, లలిత, కళ్యాణి, పద్మ, స్పందన పాల్గొన్నారు.



మల్హర్‌రావు : తుక్కుగూడ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాములుపై జరిగిన దాడికి నిరసనగా మహముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. , దోషులను శిక్షించి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, అనిల్ నాయక్, సకరాం నాయక్, కామిడి సతీష్ రెడ్డి చంద్రకళ, పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, సీఆర్‌పీ బాబురెడ్డి పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్

నవతెలంగాణ-టేకుమట్ల

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ రూపొందించిన కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్‌ను సోమవారం వెలిశాల రామకృష్ణాపూర్(వి) గర్మిళ్లపల్లి, ఆయా గ్రామశాఖ అధ్యక్షులు బండి లింగస్వామి, ఎంబాడి రాయమల్లు, నల్లబెల్లి విజేందర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేసేలా క్యాలెండర్ రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు బండ శ్రీకాంత్, పీవీఆర్ సెల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్, మండల ఉపాధ్యక్షుడు మాధం కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శులు బండి రవీందర్, ఎద్ల రమేష్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొడ్డు తిరుపతి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నిరుపేద లబ్ధిదారులకు అవకాశం కల్పించాలి

కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్

నవతెలంగాణ-మహదేవపూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసాలో నిరుపేద కుటుంబాలకు లబ్ది చేకూరేలా చూడాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ అధికారులను ఆదేశించారు సోమవారం మహదేవపూర్ మండల కేంద్రంలో ఆయన అధికారు సర్వేను పరిశీలించి మాట్లాడారు. అనతరం మండల స్పెషల్ అధికారి వీరభద్రయ్యతో కలిసి ఎడపల్లి, కాళేశ్వరం గ్రామాలను సందర్శించారు. డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ ఎంపీడీవో, కే వెంకటేశ్వర్లు, ఎంపీఓ ప్రసాద్, ఆయా గ్రామాల గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి : అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

నవతెలంగాణ-మహదేవపూర్



ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. పలిముల మండలంలో రేషన్ కార్డులు, రైతు భరోసా, గ్రామసభల నిర్వహణ తదితర అంశాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభలకుఏర్పాట్లు చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యంమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జనవరి 26 నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలపై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని అన్నారు. గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులు రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని కోరారు. మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.

ఏఐడిఆర్ఎం జాతీయ సమితి సభ్యురాలిగా పొన్నగంటి లావణ్య

దళిత హక్కుల పోరాట సమితి సన్మానం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఏఐడిఆర్ఎం జాతీయ సమితి సభ్యురాలుగా పొనగంటి లావణ్య ఎన్నికైంది. సోమవారం జిల్లా కేంద్రంలోని కొమరయ భవనంలో ఆమెను దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ... ప్రభుత్వాలు అవలంభిస్తున్న దళిత వ్యతిరేక విధానాల పట్ల పోరాడుతామని, దేశంలో దళితులపై అనేక దాడులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. రాజ్యాంగం హక్కులను పరిరక్షించుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అభయ హస్తం దళిత బంధు ఇప్పటి వరకు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను కేంద్రమంత్రి పదవి నుండ భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు రాసపల్లి భద్రయ్య, నేరెళ్ల జోసెఫ్, దొంతు రవీందర్, పెద్దమాముల సంధ్య, చిట్యాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

కుంబాభిషేకం, సరస్వతీ నది పుష్కరాల ఆహ్వానం అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలం కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో వచ్చే నెల ఫిబ్రవరి 7 నుండి 9వరకు కుంబాభిషేకం, మే 15-26వరకు సరస్వతీనదీ పుష్కరాలు నిర్వహించనున్నారు. దేవాదాయశాఖ మంత్రి, ఐటీశాఖ మంత్రి, రెవెన్యూ, ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శంగేరి పీఠాధిపతులను ఆహ్వానించేందుకు, దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ ఆధ్వర్యంలో సోమవారం అధికారులు, అర్చకులు కర్ణాటక రాష్ట్రం బళ్లారి లోని శ ంగేరి మఠం వెళ్లారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం పీఠాధిపతులు విధుశేఖర భారతి తీర్థస్వామి వారిని దర్శించుకున్నారు. వారికి కుంబాభిషేకం, సరస్వతీనది పుష్కరాల ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ జాయింట్ కమిషనర్ ఎం రామకృష్ణరావు, ప్రత్యేక ఆహ్వానితులు గోవిందహరి, కాళేశ్వరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎండపల్లి మారుతి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ఉపప్రధానార్చకులు పనకంటి పనింద్ర శర్మ, వేద పారాయణదారు పరిమి హరి, సుబ్రహ్మణ్య శర్మ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మొట్లపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మొట్లపల్లి గ్రామానికి చెందిన యువకుడు సంగ భరత్ కుమార్ (20) కొంతకాలంగా ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నానని ఆమెతో పెళ్లి జరిపించమని తన తండ్రి సంగ కుమారస్వామితో తెలిపాడు. తల్లి సంవత్సరీకం తరువాత పెళ్లి విషయం మాట్లాడుతానని కొడుకు భరత్ కుమార్‌కు తెలిపాడు. మూడు రోజుల నుండి తన ప్రేమ విషయం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఇంట్లో ఉన్న టివి, కిటికీ అద్దాలు పగలగొట్టాడు. మృతుడు భరత్ కు అలా చేయకూడదని తండ్రి చాలా సార్లు నచ్చజెప్పాడు. ప్రేమ విషయం మనస్సులో పెట్టుకుని రాత్రి ఇంటి నుంచి వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మహదేవపూర్

వర్గీకరణ కోరే వారిని బహిష్కరించాలంటూ కించపరిచేలా మాట్లాడడం, సుప్రీంకోర్టు తీర్పును తప్పుపడుతూ మంద కృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామూర్తిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ కోరారు. సోమవారం మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కె పవన్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, లింగాల సమ్మయ్య తూటిచెర్ల దుర్గయ్య, మంథని రవితేజ, కొలుగూరిజి శ్రీకాంత్, లింగాల సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామ సభలు

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ భరోసా పథకాలపై నేటి నుండి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల స్పెషల్ అధికారి వీరభద్రయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 21న బ్రాహ్మణపల్లి, ఎల్కేశ్వరం, ఎనకపల్లి చంద్రుపల్లి, మద్దెలపల్లిలో, 22న అంబటిపల్లి, పెద్దంపేట, బొమ్మ పూర్ కాళేశ్వరం ,మెట్పల్లిలో, 23న రాపల్లి కోట సూరారం, ఎడపల్లి, కుదురుపల్లిలో, 24న మహదేవపూర్, అన్నారం, పలుగుల బెగులూరు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు రానివారు, కొత్తగా పేర్లు ఎక్కించుకునేవారు, ఇందిరమ్మ ఇండ్లపై గ్రామ సభలో దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

c m y k